మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 212 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad




# పుస్తెలు అమ్మి 'ప్రైవేటు'కు పంపే పరిస్థితి మారాలి

## తెలంగాణ పునర్నిర్మాణంలో సర్కారుబడులది కీలకపాత్ర

- డీఎస్సీ విజేతలను అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి
- 65 రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తిచేశాం..
- ప్రభుత్వ బడులకు వెళ్లడాన్ని గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు
- తెలంగాణ విద్యార్థుల బంగారు భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- తెలంగాణ యువతను మత్తుకు బానిస చేశారు
- 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు బంగారు పతకాలు రావాలి
- నియాక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం



హైదరాబాద్, (ప్రజా మంటలు): డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్య క్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. నిరుపేదలు బంగారం



# ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్


- రెండు నెలల్లో నివేదిక సమర్పించాలి
- ఆ తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని మిగతా 2లో..



# కశ్మీరుకు రాష్ట్ర హోదా కోసం తొలి క్యాబినెట్‌లో తీర్మానం

- అధికారం చేపట్టగానే దీనిపైనే తీర్మానిస్తాం
- కాబోయే సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన



శ్రీనగర్ (ప్రజా మంటలు): జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ గెలుపు అనంతరం సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడతారని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే జమ్మూ-కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధానికి సమర్పిస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసగా ఉంటాయన్నారు. కొందరు నేతలు జమ్మూకశ్మీర్‌ను ఢిల్లీతో పోల్చడంపై ఆయన మండిపడ్డారు. కశ్మీర్‌ను ఢిల్లీతో పోల్చవద్దని..ఎందుకంటే దేశ రాజధానికి రాష్ట్ర హోదా ఇస్తామని ఎవరూ చెప్పలేదన్నారు. కానీ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని, హోంమంత్రి, భాజపా సీనియర్ మంత్రులు చెప్పారని పేర్కొన్నారు. 2019 వరకు జమ్మూకశ్మీర్ మిగతా 2లో..



# ధాన్యం సేకరణపై మంత్రివర్గ ఉపసంఘం

## - రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు

హైదరాబాద్, (ప్రజా మంటలు): ధాన్యం సేకరణకు సంబంధించిన పలు అంశాలపై అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావుతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. గోదాముల లీజు, రైస్ మిల్లర్ల నుంచి బ్యాంకు గ్యారంటీలు, మిల్లింగ్ ఛార్జీలు, తదితర అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుంది.

## పాలీట్రిక్స్

**నోరు మంచిదయితే**
**ఊరు మంచిదంటారు,**
**నోటి దూల ఎక్కువైతే**
**అమ్మో అసలుకే ఎసరు !**

**మంత్రి పదవి తెచ్చే**
**చేతిలోకి పవరు ,**
**అదే అదనుగా అరిస్తే**
**అనుగుతుంది పొగరు !**

**- న్యాలకంటి నారాయణ**
**9346200066**

వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకూ

# ఉచిత పోషకాహార బియ్యం

మహిళలు, పిల్లల్లో రక్తహీనత, సూక్ష్మ పోషకలోపాలు తగ్గించేందుకే..

రూ.17,082 కోట్లు కేటాయించిన కేంద్రమంత్రివర్గం

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): పేదల కోసం కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజనతో పాటు ఇతర సంక్షేమ పథకాల కింద ఇక నుంచి ఫోర్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే పంపిణీ మిగతా 2లో..




# గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

- 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు
- మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించ నున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగ నున్నాయి. అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జులై 7న విడుదల చేశారు. ఇందులో 31,382 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరికి అక్టోబరు 21 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్‌ను 150 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్ తప్ప మిగిలిన పేపర్లను అభ్యర్థులు ఎంచుకున్న భాషల్లో రాయాలి. గ్రూప్-1 మెయిన్స్ లో మొత్తం 06 పేపర్లు ఉంటాయి. వీటిని అభ్యర్థి ముందుగా ఎంచుకున్న మాధ్యమంలోనే రాయాల్సి ఉంటుంది. పేపర్‌లో కొంత భాగాన్ని ఇతర భాషలో రాయడానికి అభ్యర్థికి అనుమతి లేదు.

## ప్రజా నాడి




# ప్రజాస్వామ్య ఆత్మగౌరవానికి దక్కిన విజయం

- జమ్మూకశ్మీర్ విజయంపై ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రాహుల్
- హర్యానా ఫలితాలను విశ్లేషిస్తున్నామని వెల్లడి



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ హరియాణా లో కాంగ్రెస్ ఓటమి పాలైంది. ఈ క్రమంలో ఫలితాలపై ఆ పార్టీ అనుమానాలు వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ హరియాణాలో పరాజయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. ఈ అనూహ్య ఫలితాలను తాము విశ్లేషిస్తున్నామని తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గెలుపు మన రాజ్యాంగం సాధించిన విజయం. ప్రజాస్వామ్య ఆత్మగౌరవానికి దక్కిన విజయం. ఇక హరియాణాలో అనూహ్య ఫలితాలపై మేం విశ్లేషణ చేపట్టాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తాం. మిగతా 2లో..

# హర్యానాలో కాంగ్రెస్ కుట్రలు విఫలం

## - ప్రధాని మోదీ



ముంబయి (ప్రజా మంటలు): ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ..హిందువులను విభజించాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (భాజపా) విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు. మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు(ఓబీసీలు), దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. "కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారు" అని మోదీ అన్నారు. మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# పుస్తెలు అమ్మి 'ప్రైవేటు'కు పంపే పరిస్థితి మారాలి





అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. "తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా?" అని ప్రశ్నించారు."ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం."ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొలువి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం.రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొలువి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల మేలు కోసం విశ్రాంతి తీసుకోకుండా శ్రమిస్తున్నాం. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలి. తెలంగాణ సమాజంపై బీఆర్ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ అంటోంది.. ఇది న్యాయమా? బీఆర్ఎస్‌కు అధికారం రాదు.. తెలంగాణ ప్రజలు ఇవ్వరు?విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాం. రాష్ట్రంలో ఏటా 1.10లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నారు. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారంభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్ల జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు బంగారు పతకాలు రావాలి" అని పిలుపునిచ్చారు. ప్రతిపక్షం ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా..

**డీఎస్సీ ప్రక్రియ ఆగలేదు: భట్టి**

కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం జరిగిందని.. అయినా, గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై ఎలాంటి చర్య తీసుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు.దశాబ్ద కాలం డీఎస్సీ గురించి ఆలోచన చేయలేదని ఆక్షేపించారు. పేదలకు నాణ్యమైన విద్య అందించాలనే తపనతోనే టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. ప్రతిపక్షం డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో భట్టి మాట్లాడారు."ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీల్లేక టీచర్లు ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం రాగానే టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసింది. డీఎస్సీపై ప్రతిపక్షం చాలా కుటిల ప్రయత్నాలు చేసింది. అయినా.. డీఎస్సీ ప్రక్రియ ఆగలేదు" అన్నారు.మరోవైపు, రాష్ట్రంలో 10వేల మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 11,062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కేవలం ఏడు నెలల్లోనే మెగా డీఎస్సీ ప్రక్రియను రేవంత్ సర్కార్ పూర్తి చేసింది. డీఎస్సీ పరీక్షలకు 2.46లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోకుండా మొత్తం ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. మొత్తం 2,515 స్కూల్ అసిస్టెంట్లు, 685 భాషా పండితులు, 6277 ఎస్‌జీటీ, 145 పీఈటీ, 103 స్పెషల్ ఎడ్యుకేటర్ల పోస్టులు, 281 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను భర్తీ చేశారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 761మంది, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లా నుంచి 82మందినియామక పత్రాలు అందుకోనున్నారు. కోర్టు కేసులు, ఇతర సమస్యలతో 1056 పోస్టుల భర్తీ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది.





## ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్

సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం సూచించారు. 24గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉన్నత అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించాలని సూచించారు.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై చర్చించిన క్యాబినెట్ సబ్ కమిటీ.. నిన్న నాలుగోసారి సమావేశమై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకూ

## ఉచిత పోషకాహార బియ్యం

మహిళలు, పిల్లల్లో రక్తహీనత, సూక్ష్మ పోషకలోపాలు తగ్గించేందుకే..

రూ.17,082 కోట్లు కేటాయించిన కేంద్రమంత్రివర్గం



చేయాలని నిర్ణయించింది. గరీబ్ కల్యాణ్ యోజన పథకాన్ని 2028 డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే అప్పటి వరకూ పేదలకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తారు. కేంద్రం వందశాతం నిధులతో పోషకాహారం అందించేందుకు వీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర దేశ ప్రజలందరికీ పౌష్టికాహార హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనతోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది. దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి పోషణ్ అనే పథకం అమల్లో ఉంది. సాధారణ బియ్యంలో పోషకాలను జోడిస్తే ఫోర్టి÷డ్ రైస్ అవుతుంది. పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలపడాన్నే ఫార్టి÷డ్ రైస్‌గా చెప్పుకోవచ్చు. ఆహారాన్ని బలవర్ధకం చేయడమే లక్ష్యం. బియ్యం, ఇతర ఆహార ధాన్యాలలో ఫార్టి÷డ్ రైస్ కెర్నెల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారిస్తామని కేంద్రం ఇప్పటికే తెలిపింది. కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి విటమిన్లు, పోషకాలను కలిపి అనంతరం ఆ పిండిని కెర్నెల్స్‌గా మార్చేస్తారు. ఇలా తయారు చేసే పరిశ్రమలు దేశవ్యాప్తంగా పరిమితంగా ఉ?నాయి. ఆయా పరిశ్రమల నుంచి మిల్లర్లకు కేంద్రం ఈ ఫోర్టిఫైడ్ రైస్ కెర్నెల్స్ సరఫరా చేస్తుంది. ప్రతి క్వింటాలు బియ్యానికి 1 కిలో ఫార్టి÷డ్ రైస్ కెర్నెల్స్ కలిసేలా ఇప్పటికే ప్రత్యేక యంత్రాలు కూడా ఉన్నాయి. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ప్రజాపంపిణీ బియ్యం.. ఇలా దశలవారీగా అన్ని సంక్షేమ పథకాల ద్వారా బలవర్థక ఆహారం సరఫరా చేయాలని కేంద్రం పట్టుదలగా ఉంది. రాజస్థాన్, పంజాబ్ దేశ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.4,406కోట్లు కేటాయించారు. 2,208 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాకిస్థాన్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో సరిహద్దు గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతారు. హైవేతో అనుసంధానం చేయడం ద్వారా సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

## ప్రజాస్వామ్య ఆత్మగౌరవానికి దక్కిన విజయం

హరియాణాలో పార్టీ కోసం నిరంతరం పనిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థికన్యాయం, నిజం కోసం మా పోరాటం కొనసాగుతుంది. ప్రజల గళాన్ని మేం వినిపిస్తూనే ఉంటాం అని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు. హరియాణాలో వరుసగా మూడోసారి భాజపా విజయం సాధించింది. బుధవారం వెలువడిన ఫలితాల్లో 90 సీట్లకు గానూ 48 చోట్ల జయకేతనం ఎగురవేసింది. ఉదయం కౌంటింగ్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్నట్లు కనిపించింది. గంట తర్వాత క్రమంగా ఫలితాలు తారుమారవడం ప్రారంభించి చివరకు భాజపా విజయం సాధించింది. కాంగ్రెస్ 37 సీట్ల వద్దే ఆగిపోయింది. కొన్నిచోట్ల మెజారిటీలు అత్యల్పంగా నమోదవడంతో రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా స్వల్పంగానే ఉంది. దీంతో ఈ ఫలితాలపై కాంగ్రెస్ నేతలు అనుమానాలు వ్యక్తంచేశారు. ఈసీ పనితీరుతో పాటు ఈవీఎంల పైనా ఆరోపణలు చేశారు. మరోవైపు జమ్మూకశ్మీర్ లో ఇండియా కూటమి ఘన విజయం సాధించింది. ఆర్టికల్ 370 రద్దు, కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్‌సీ, కాంగ్రెస్ కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. కూటమిలోని ఎన్‌సీ 42, కాంగ్రెస్ 6, సీపీఎం 1 సీటును గెలుచుకున్నాయి. భాజపా 29 సీట్లతో రెండో అతి పెద్ద పార్టీగా అవతరించింది.

## హర్యానాలో కాంగ్రెస్ కుట్రలు విఫలం

హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాజపా-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు.కాగా ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఖండించారు. ప్రధాని రాజకీయ ప్రసంగాల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను ఎందుకు ఉపయోగించుకుంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రసంగాల కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయకుండా భాజపా సొంత సొమ్ముతో వేదికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## కశ్మీరుకు రాష్ట్ర హెూదా కోసం తొలి క్యాబినెట్‌లో తీర్మానం

రాష్ట్రంగానే ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం, అభివృద్ధికి బాటలు వేయడం కోసం రాష్ట్ర హోదా తప్పనిసరి అని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉన్న రాజకీయ పార్టీలను భాజపా లక్ష్యంగా చేసుకొని.. బలహీనపరచడానికి ప్రయత్నించిందని దుయ్యబట్టారు. కానీ ఆ పార్టీ ఎత్తులు ఫలించలేదన్నారు. ముఖ్యమంత్రిగా తన పేరును తన తండ్రి ప్రకటించడంపై ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం మిత్రపక్షాలతో చర్చలు జరిపి ఈవిషయంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతోపాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలన్నది ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది. ఒమర్ అబ్దుల్లా కూడా గత అయిదేళ్లుగా అందుకోసమే తీవ్రంగా శ్రమిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంతవరకూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో అడుగుపెట్టబోనని అన్న ఒమర్.. యూటర్న్ తీసుకొని, అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించే వరకు తన ప్రయత్నాన్ని విరమించుకోనని పట్టుదలతో ఉన్నారు.

## కోల్‌కతా హత్యాచార ఘటన..

- దేశవ్యాప్తంగా వైద్యుల నిరాహార దీక్షలు
- వైద్యకళాశాలలో మరో 60 మంది డాక్టర్ల మూకుమ్మడి రాజీనామా

న్యూఢిల్లీ,(ప్రజా మంటలు): పశ్చిమ బెంగాల్ ఆర్‌జీ కర్ హత్యాచార ఘటన వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.. జూనియర్ వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. వారికి మద్దతుగా దేశవ్యాప్తంగా వైద్యులు నిరాహార దీక్ష చేపట్టారు. దిల్లీలోని మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీ, గురుతేజ్ బహదూర్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు నల్ల రిబ్బన్లు ధరించి, బుధవారం ఒకరోజు నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈనేపథ్యంలో దిల్లీలోని ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ క్యాండిల్ మార్చ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొంది. "బెంగాల్ జూనియర్ వైద్యులు చేస్తున్న నిరాహార దీక్షకు వ్యతిరేకంగా మా మద్దతు తెలియజేస్తూ బుధవారం నిరాహార దీక్ష చేస్తున్నాం" అని ఎంఏఎంసీ కాలేజీ ఆర్డీఏ ప్రెసిడెంట్ అపర్ణ సెటియా తెలిపారు. దేశంలో జరిగే ఇటువంటి క్రూర చర్యలను చూస్తూ మౌనంగా ఉండమని జీటీబీ వైద్యుల సంఘం పేర్కొంది. పని ప్రదేశాల్లో వైద్యులకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సైతం నిరాహార దీక్షలో పాల్గొంది. "జూనియర్ డాక్టర్లు ఇన్ని రోజులుగా న్యాయం కోసం పోరాడుతున్నా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తోంది. జూనియర్ డాక్టర్‌లకు సంఘీభావంగా వైద్యుల భద్రత, గౌరవం కోసం ముందుండి పోరాడతాం" అని వెల్లడించింది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు నిరసనలు చేపట్టారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. డిమాండ్లు నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగించిన నిరసనలు విరమించి గతనెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు.అయితే.. తమ భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల వైఖరి కనిపించడం లేదని ఆరోపిస్తూ అక్టోబర్ 5 సాయంత్రం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం(నేడు) దేశవ్యాప్తంగా వైద్యులు నిరాహార దీక్ష చేపట్టాలని పిలుపునిచ్చారు. వారికి మద్దతిస్తూ మంగళవారం ఆర్‌జీ కర్ ఆసుపత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు మూకుమ్మడిగా రాజీనామా చేశారు.

**మరో 60 మంది వైద్యుల మూకుమ్మడి రాజీనామా**

పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతాకు చెందిన ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటన నేపథ్యంలో వైద్యుల రాజీనామాల పర్వం కొనసాగుతోంది.మృతురాలికి న్యాయం జరగాలంటూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా కోల్‌కతాలోని కలకత్తా మెడికల్ కాలేజ్‌కు చెందిన 60 మంది సీనియర్ డాక్టర్లు తమ రాజీనామాలను సమర్పించారు. మంగళవారం ఆర్జీకర్ ఆసుపత్రికి చెందిన 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వీరంతా రాజీనామా పత్రంపై సంతకాలు చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని, మృతురాలికి న్యాయం జరగాలంటూ ఏడుగురు జూనియర్ వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు ప్రముఖ వైద్య కళాశాలల్లో మూకుమ్మడి రాజీనామాలు చోటుచేసుకున్నాయి.

# హామీల అమలు నిధులు లేవన్నమీరు..

## మూసీ సుందరీకరణలకు ఎలా చేస్తారు?
## - రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్ (ప్రజా మంటలు):
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పోగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేదు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమిషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు.




మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట. ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు.

# విశాఖలో టాటా కన్సల్టెన్సీ ఏర్పాటు

## చంద్రశేఖరన్‌తో లోకేశ్ భేటీలో అంగీకారం

అమరావతి,అక్టోబర్ 9(ప్రజా మంటలు):
అందాల విశాఖ సాగరతీరంలో టాటా కన్‌స్టలెన్సీ సర్వీస్ మణిహారంగా మెరవనుంది. మెరుగైన జీతభత్యాలు అందించే 10 వేల ఐటీ ఉద్యోగాలు యువతకు లభించనున్నాయి. యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్, ఏపీకి ప్రఖ్యాత ఐటీ కంపెనీలు రప్పించి లక్షలాది మందికి స్థానికంగా ఉపాధి కల్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా విశ్వప్రయత్నాలు చేసి టాటా గ్రూపు ఛైర్మన్, పెద్దలను ఒప్పించి విశాఖకు టీసీఎస్ ని రప్పించారు. ముంబై మహానగరంలోని టాటా సన్స్ ఆఫీస్ బాంబే హౌస్ లో టాటా సన్స్ ఛైర్మన్ ఎం చంద్రశేఖరన్‌తో మంగళవారం ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎంవో అడిషనల్ సెక్రటరీ కార్తికేయ మిశ్రా, టాటా గ్రూప్ అధికారులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, విశాఖలో ఐటీ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి లోకేష్ వివరించారు. వెంటనే టాటా కన్‌స్టలెన్సీ సర్వీస్ తమ సెంటర్‌ను విశాఖలో నెలకొల్పుతామని, 10వేల ఉద్యోగాలు కల్పిస్తామని టాటా గ్రూప్ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈవీ, ఎయిరో స్పేస్, స్టీల్, హోటల్స్, టూరిజం రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలు పరిశీలిస్తామని టాటా గ్రూప్ మంత్రి నారా లోకేష్‌కి వివరించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, 'టాటా కన్‌స్టలెన్సీ సర్వీసెస్ విశాఖలో ఏర్పాటుచేసి




10,000 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీ ప్రఖ్యాత కంపెనీలను స్వాగతిస్తోందన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, పారిశ్రామికాభివృద్ధిలో ఏపీని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపేందుకు టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ పెట్టుబడి తొలి అడుగు కానుందని హర్షం ప్రకటించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో దూసుకెళ్తామని ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటించారు. సీఎం ఆదేశాలతో, తాను యువతకి-రాష్ట్ర ప్రజలకి ఇచ్చిన మాట మేరకు మంత్రి నారా లోకేష్ ప్రఖ్యాత కంపెనీలను రప్పించేందుకు విశ్వప్రయత్నాలు చేసి విజయవంతం అయ్యారు. లులూ, ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్, సుజలాన్ ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి?ఇప్పుడు లోకేష్ ఐటీ అభివృద్ధిలో గేమ్ ఛేంజర్ కానున్న టాటా గ్రూప్‌ని ఒప్పించి మెప్పించి టీసీఎస్ రప్పించారు. టీసీఎస్ రాకతో ఐటీ హబ్‌గా విశాఖ, ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా మారనుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

# ఆర్థిక వనరులు లేకున్నా రుణమాఫీ

## రాజకీయాల్లో భాష సక్రమంగా ఉండాలి
## మూసీ మురికి నుంచి ప్రజలను కాపాడాల్సిందే
## మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ ఆసక్తిక వ్యాఖ్యలు

హైదరాబాద్ (ప్రజా మంటలు):



ఆర్థిక వనరులు ఉన్నా లేకపోయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాగా పని చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రుణమాఫీ చేశారని.. రైతు భరోసా కూడా ఇస్తామని ప్రభుత్వం చెప్తోందని.. తొందరగా ఇస్తే మంచిదని అభిప్రాయపడ్డారు. రాజకీయ నాయకులు పరుష పదజాలం వాడడం బాధాకరమన్నారు. కొందరు ఇష్టమున్నట్టు మాట్లాడితే తనలాంటి వాడికి ఇబ్బందిగా ఉందన్నారు. సోషల్ మీడియాలో వాడే పదజాలం పద్ధతిగా ఉండాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడకపోవడం ఆయన ఆటిట్యూడ్ అని.. మాట్లాడడం మాట్లాడకపోవడం కేసీఆర్ ఇష్టమని చెప్పుకొచ్చారు. హైడ్రా విషయంలో ప్లస్సా , మైనస్సా అని లెక్కలు వేయొద్దన్నారు. చంద్రబాబు రోడ్లు విస్తరణ వేసేప్పుడు తిట్టారని... రోడ్డు అయ్యాక మెచ్చుకున్నారని గుర్తుచేశారు. మురికిలో బతుకుతున్న వాళ్ళకి మంచి నివాసాలు ఇవ్వడం మంచిదే కదా అని అన్నారు. చెరువుల దగ్గరికి వెళ్లి ఎన్ని ఇండ్లు అక్రమంగా కట్టారో చూడాలన్నారు. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరైంది కాదని.. పది నెలల నుంచే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి ప్రతిపక్షం బాధ్యతగా సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కొన్ని విమర్శలు చూస్తే వ్యక్తిగత కక్షతో చేసినట్టు కనిపిస్తోందన్నారు. 88 మంది వచ్చిన వాళ్ళు కూడా పూర్తి కేబినెట్ ఎందుకు వేయలేదని కేసీఆర్‌ను అడగాలన్నారు. సంవత్సరాలు నడిచిన కమిషన్లు, ఎంక్వయిరీ కమిటీలు ఉన్నాయని... మూడు నెలలకే కమిటీ ఏమైంది అనడం హాస్యాస్పదమంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు ఇంత కాస్ట్లీ కావడానికి అన్ని పార్టీలు కారణమన్నారు. 'నువ్వు సుద్ద పూసవైతే ఎదుటివాడ్ని విమర్శించు. టీఆర్ఎస్ పార్టీకి ఖాతా తెరవడానికి డబ్బులు లేకుండే. ఇప్పుడు 1500 కోట్లు ఉన్నాయని వారే ప్రకటించారు. రాజకీయ నాయకుల లూప్ హోల్స్ అధికారులకు తెలుసు. అధికారులు పర్మినెంట్, నేతలు టెంపరరీ' అంటూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ కామెంట్స్ చేశారు. మరోవైపు శాసనమండలి చీఫ్ విప్‌గా పట్నం మహేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చీఫ్ విప్‌పై మండలి ఛైర్మన్ పలు వ్యాఖ్యలు చేశారు. మహేందర్ రెడ్డిని బీఆర్ఎస్ విప్‌గా చూడాలా? కాంగ్రెస్ విప్ గా చూడాలా అని మీడియా ప్రశ్నించగా... మహేందర్ రెడ్డిని అఫిషియల్ విప్‌గా చూడాలని మండలి ఛైర్మన్ తెలిపారు. నేను బీఆర్ఎస్ మండలి ఛైర్మన్‌ను కాదు.. మండలి ఛైర్మన్ పదవి తీసుకున్నాక నాకు ఏ పార్టీ ఉండదని గుత్త సుఖేందర్ రెడ్డి వెల్లడించారు.

# మూసీ నిర్వాసితులకు పునరావాసం కల్పించాకే ఖాళీ చేయిస్తున్నాం

- దబుల్ ఇళ్లు ఇవ్వడంతో పాటు నిర్వాసితుల పిల్లల విద్యకు చర్యలు
- పదేళ్లలో కేసీఆర్ సర్కారు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింది?
- 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమంలో మంత్రి పొన్నం

హైదరాబాద్ (ప్రజా మంటలు):



గత పదేళ్లలో కేసీఆర్ సర్కారు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. తాము చిత్తశుద్ధితో ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 150 మందికి మాత్రమే విదేశీ విద్యానిధి ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500 మందికి విదేశీ విద్యానిధి ఇస్తోందని వివరించారు.ప్రభుత్వంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలను పొన్నం ప్రభాకర్ ఖండించారు. "మూసీ నిర్వాసితులకు పునరావాసం కల్పించాకే ఖాళీ చేయిస్తున్నాం. రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వడంతో పాటు నిర్వాసితుల పిల్లల విద్యకు చర్యలు తీసుకుంటాం. బీసీ సంక్షేమ శాఖ, బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖ ద్వారా కులగణన చేపడతాం" అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

## ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన
## ఇందిరాపార్క్ వద్ద మందకృష్ణను అడ్డుకున్న పోలీసులు



హైదరాబాద్ (ప్రజా మంటలు):




డిఎస్సీలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఆందోళన చేపట్టింది. ఈ క్రమంలో నగరంలో ఆందోళనకు దిగిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో పాటు, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించ తలపెట్టిన మాదిగల నిరసన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసిన ఆందోళనకారులను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మాదిగలకు డీఎస్సీ ద్వారా వచ్చే ఉద్యోగాలను కల్పించిన తర్వాతే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ముందుగానే నియామక పత్రాలు అందజేయడం వల్ల మాదిగలు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా చేపట్టే ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించాలంటూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలను, కార్యకర్తలు ఉద్యమ కారులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేదా అని ప్రశ్నించారు. అలాగే ర్యాలీలు నిర్వహిస్తున్న వారిని అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణమంటూ మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని మందకృష్ణ విరుచుకుపడ్డారు.

# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యదాతథం

## రెపోరేటు తగ్గింపునకు ఆర్‌బిఐ విముఖం
## విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే నిర్ణయాలు
## వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

ముంబై,అక్టోబర్9(ప్రజా మంటలు):
విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది పదోసారి. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం. రెండో త్రైమాసికంలో 7 శాతం, మూడు, నాలుగో త్రైమాసికంలో 7.4శాతంగా ఉండే అవకాశం. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్‌లో 7.3శాతంగా వృద్ధి రేటు అంచనా వేసింది. మెరుగైన వర్షపాతం నమోదు, సరిపడా నిల్వలతో ఈ ఏడాది చివరికి ఆహార ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది. సెప్టెంబరులో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరగొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.5శాతంగా ఉండే అవకాశం ఉంది. తయారీ ఖర్చులు తగ్గడం, ప్రభుత్వ విధానాలు, దేశీయంగా పెరుగుతున్న డిమాండ్ తదితర కారణాలతో తయారీ రంగం వృద్ధి చెందుతోంది. ఆర్థిక రంగం స్థిరంగా ఉంది. బ్యాంకుల కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. యూపీఐ లైట్ వాలెట్ పరిమితి రూ.2000 నుంచి రూ.5వేలకు పెంపు దేశంలోని సామాన్య ప్రజలకు ఈసారి కూడా ఉపశమనం లేదు. ఇఎంఐల పెనుభారం తగ్గలేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తన పాలసీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. యథాతథంగా, 6.50 శాతం వద్ద కొనసాగించింది. గత ఏడాది ఫిబ్రవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ తన రెపో రేటును అలాగే కొనసాగిస్తూ వస్తోంది. రెపో రేట్‌లో ఎలాంటి మార్పు చేయకుండా, యథతథంగా కొనసాగించడం వరుసగా ఇది పదో సారి. 2024లో ఇది వరుసగా ఐదోసారి. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు రెపో రేటు తగ్గింపును వ్యతిరేకించారు. దేశంలో రెపో రేటును తగ్గించకూడదంటూ ఐదుగురు సభ్యులు ఓటు వేసినట్లు ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ ఏడాది జులై, ఆగస్టు నెలల్లో రిటైల్ ద్రవ్యోల్బణం, 4 శాతం కంటే తక్కువగానే ఉన్నప్పటికీ, రెపో రేటులో కేంద్ర బ్యాంక్ ఎటువంటి మార్పు చేయలేదు. రెపో రేట్‌లో మార్పు ఉండదని మార్కెట్ ముందు నుంచీ ఊహిస్తోంది కాబట్టి, ఇదేమీ ఆశ్చర్యకరమైన నిర్ణయం కాదు. ÷పో రేట్ మారదని ముందు నుంచి సిద్ధమైన మార్కెట్, ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంపై మాత్రం నిశితంగా దృష్టి పెట్టింది. భవిష్యత్ కార్యాచరణ గురించి ఆయన ఏం చెబుతారన్నది ఇటు సామాన్య ప్రజలకు, అటు కార్పొరేట్లకు చాలా కీలకం. దేశ ఆర్థిక వ్యవస్థకు మార్గనిర్దేశర చేసే వ్యాఖ్యలు గవర్నర్ ప్రసంగంలో ఉంటాయి కాబట్టి, ఆయన మాటలను అర్థం చేసుకోవడం ముఖ్యం. ద్రవ్యోల్బణానికి ప్రపంచ ఉద్రిక్తతలు అతి పెద్ద ముప్పుగా పరిణమించాయని అన్నారు. లోహాలు, ఆహార పదార్థాల ధరల్లో ఇటీవలి పెరుగుదల కారణంగా రిటైల్ ద్రవ్యోల్బణం ప్రమాదంలో ఉంది. 2024 జులై, ఆగస్టు నెలల్లో ప్రధాన ద్రవ్యోల్బణం పెరిగిందని, బేస్ ఎఫెక్ట్ కారణంగా చిల్లర ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. 2024-25 ఆర్థిక



సంవత్సరంలో దేశంలో చిల్లర ద్రవ్యోల్బణం సగటున 4.5 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) ద్రవ్యోల్బణం 4.1 శాతంగా, మూడో త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) 4.8 శాతం, నాలుగో త్రైమాసికంలో (జనవరి-మార్చి) 4.2 శాతం ఉండొచ్చని చెప్పారు. దేశంలో ద్రవ్యోల్బణం రేటును అదుపులో ఉంచేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇన్‌ఫ్లేషన్ అదుపులో ఉన్నట్లు కనిపించినప్పటికీ, ఆహార ద్రవ్యోల్బణం మాత్రం ఇప్పటికీ లక్ష్యానికి మించి ఉంది. అంటే, దేశంలో ఆహార పదార్థాల ధరలు అదుపులో లేవు. అందుకే, రెపో రేటును 6.50 శాతంగా కొనసాగించాలని కేంద్ర బ్యాంక్ నిర్ణయించింది. రెపో రేట్ తగ్గితే, బ్యాంక్ రుణాలపై వడ్డీ రేట్లు కూడా తగ్గుతాయి. రెపో రేట్ తగ్గించక పోవడంతో, కోట్లాది మంది రుణగ్రహీతలు, బ్యాంకు ఖాతాదార్లు నిరాశకు గురయ్యారు. వడ్డీ రేట్లు తగ్గితే లోన్ తీసుకుందామని ఎదురు చూస్తున్నవారికి కూడా ఇది నిరాశ కలిగించేదిగా ఉంది. పండుగ సందర్భంగా ఆర్‌బీఐ నుంచి మంచి నిర్ణయం వినొచ్చని ఎదురు చూస్తున్న ప్రజలంతా నిరుత్సాహపడ్డారు.

# భారత సాహిత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన రచయిత ఆర్కే నారాయణ్



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

సాహిత్యం ద్వారా భారత దేశాన్ని బయటి ప్రపంచానికి పరిచయం చేసిన వారిలో నారాయణ్ ఒకడు. భారత దేశ ఆంగ్ల తొలి తర సాహిత్య రంగానికి చెందిన ముగ్గురు గొప్ప ఇంగ్లీషు రచయిత లలో ఆయన ఒకడు. ముల్క్ రాజ్ ఆనంద్, మరియు రాజారావులు మిగిలిన ఇద్దరు. గురువు, మిత్రుడైన గ్రహం గ్రీన్ సహాయంతో నారాయణ్ వెలుగులోకి వచ్చాడు. ఆయన రాసిన మొదటి నాలుగు పుస్తకాలను ప్రచురించ డానికి ప్రచురణ కర్తలను ఒప్పించడంలో గ్రహం గ్రీన్ ముఖ్యపాత్ర పోషించాడు. ఆయన మొదటి రచన "డెవెలప్మెంట్ అఫ్ మారిటైం లాస్ అఫ్ 17త్ సెంచురీ ఇంగ్లాండ్" అనే పుస్తక పరిచయం. 1951 సంవత్సరపు అత్యుత్తమ అసలైన నవలగా పేరొందిన "ది ఫైనాన్షియల్ ఎక్స్పర్ట్", "సాహిత్య అకాడెమీ పురస్కారం" గెలిచిన "ది గైడ్" నారాయణ్ రాసిన ఇతర నవల లలో కొన్ని. ది గైడ్ నవల హిందీ, ఇంగ్లీషులలో సినిమాగా తీయబడింది.

ఆర్.కే. నారాయణ్‌గా పిలువబడే రాశిపురం కృష్ణస్వామి అయ్యర్ నారాయణస్వామి ( 1906 అక్టోబరు 10 - 2001 మే 13)న ఆర్.కే. నారాయణ్ మద్రాస్ (ప్రస్తుత చెన్నై) లో జన్మించాడు. ఆయన తండ్రి ఒక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు. నారాయణ్ అదే పాఠశాలలో కొన్నాళ్ళు చదివాడు. ఉద్యోగరీత్యా తండ్రి తరచూ బదిలీ అవుతూ ఉండడంతో, నారాయణ్ తన బాల్యంలో కొన్నాళ్ళు అమ్మమ్మ పార్వతి వద్ద పెరిగాడు. అమ్మమ్మ పార్వతి... నారాయణ్‌కు గణితం, పురాణాలు, భారతీయ శాస్త్రీయ సంగీతం, సంస్కృతం నేర్పించింది. ఆయన తమ్ముడు ఆర్.కె.లక్ష్మణ్ ప్రకారం, కుటుంబ సభ్యులు అందరు సాధారణంగా ఇంగ్లీషు లోనే సంభాషించే వారు. నారాయణ్, ఆయన తోబుట్టువులు ఏదైనా వ్యాకరణ తప్పులు చేస్తే, కుటుంబ సభ్యులు సహించేవారు కాదు. ఆయన ఒక గొప్ప భారతీయ రచయిత. ఇతడు "మాల్గుడి" అనే ఒక కాల్పనిక పట్టణాన్ని సృష్టించి దానిలోని ప్రజలు, వారి వ్యవ హారాల గురించి ధారావాహిక నవలలు, కథలు వ్రాసాడు.

మాల్గుడి, నారాయణ్ సృష్టించిన ఒక కాల్పనిక, పాక్షిక నగర వాతావరణం కలిగిన దక్షిణ భారత పట్టణం. ఆయన ఈ పట్టణాన్ని సెప్టెంబరు 1930న విజయ దశమి నాడు సృష్టించాడు. మొదట ఆయన మదిలో ఒక రైల్వే స్టేషను మెదిలి, తరువాత నెమ్మదిగా మాల్గుడి అనే పేరు తట్టినట్లు ఇతడు చెప్పుకున్నాడు. రామాయణ కాలం నుండి ఉన్న నిష్కళంకమైన చరిత్ర గల పట్టణంగా మాల్గుడి సృష్టించ బడింది. శ్రీరామచంద్రుడు ఈ పట్టణం మీదుగా వెళ్ళినట్లు వ్రాయబడిందిబీ బుద్ధుడు కూడా మార్గ మధ్యంలో ఈ పట్టణాన్ని సందర్శించినట్లు వ్రాయబడింది. నారాయణ్ ఈ పట్టణానికి కచ్చితమైన భౌగోళిక హద్దులు ఎప్పుడూ పెట్టలేదు. కథలో వచ్చే సంఘటనలకు అనుగుణంగా ఊరి రూపురేఖలు తరచూ మార్చి, భవిష్యత్తు కథలకు రంగం సిద్ధం చేసేవాడు. నారాయణ్ రాసిన కథలలో అనేకం మాల్గుడి అనే ఒక కల్పిత పట్టణం భూమికగా జరుగు తాయి. మొదటి సారిగా కాల్పనిక పట్టణం... స్వామి అండ్ ఫ్రెండ్స్ నవలలో పరిచయం చేయబడింది. డా. జేమ్స్ ఎం. ఫెన్నేలీ, నారాయణ్ రాసిన అనేక పుస్తకాలు, కథల ఆధారంగా మాల్గుడి రేఖాచిత్రాన్ని రూపొందించాడు. భారత దేశములో మారుతున్న రాజకీయ పరిణామాల బట్టి మాల్గుడి కూడా మారుతూ వచ్చింది. ఆయన కథలు సామాజిక సంబంధాలని ఎత్తి చూపి, రోజువారి జరిగే యథార్థ సంఘటనల ద్వారా పాత్రలకు ప్రాణం పోస్తాయి. 1980లలో, భారత దేశంలో జాతీయ వాదం గట్టిగా పెరుగుతున్న సమయంలో, పట్టణాలకు, ప్రాంతాలకు బ్రిటిష్ పేర్లని మార్చేయడం వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉండేవి.

కొంత కాలం తరువాత నారాయణ్‌కు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో గుర్తింపు లభించింది. "మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ ప్రెస్" ఆయన పుస్తకాలను ప్రచురించడం ప్రారంబించింది. మొదటిసారి అమెరికా దేశానికి "రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ వారి ఫెలోషిప్" మీద వెళ్ళాడు. అక్కడ మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ, యూనివర్సిటీ అఫ్ కాలిఫోర్నియా, బెర్క్లీ వంటి అనేక విశ్వ విద్యాలయాలలో ప్రసంగాలు చేశాడు. ఈ తరుణంలో జాన్ అప్డైక్ ఆయన రచనను గమనించి, "చార్లెస్ డికెన్స్"తో పోల్చాడు. అనేక నవలలు, వ్యాసాలు, చిన్న కథలు రాసిన నారాయణ్, భారత సాహిత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తిగా పేరొందాడు. శశి



థరూర్, శశి దేశ్‌పాండే, వి.ఎస్. నయపాల్, వ్యాట్ మేసన్, శ్రీనివాస అయ్యంగార్, విలియం వాల్ష్, అనితా దేశాయ్ వంటి దేశ విదేశాల విమర్శకులు నారాయణ్ రచనలపై విశ్లేషణలు చేశారు. అరవై ఏళ్ళకు పైగా రచనలు చేసిన నారాయణ్‌కు అనేక పురస్కారాలు, గౌరవాలు అందాయి. భారత దేశపు రెండవ అత్యుత్తమ పౌర పురస్కారమైన "పద్మ విభూషణ్" పురస్కారాన్ని ఆయన అందుకున్నాడు. పెద్దల సభ ఐన "రాజ్యసభకు నామినేట్" చేయబడ్డాడు.

ఆయనకు లభించిన మొదటి పెద్ద గుర్తింపు, "ది గైడ్" నవలకు 1958లో బహూకరించ బడిన "కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు" లభించింది. 1980లో రాయల్ సొసైటీ అఫ్ లిటరేచర్ వారు "ఎ.సి.బెన్సన్ మెడల్" బహూకరించారు. ఆయన ఆ సొసైటిలో ఒక సభ్యుడు.1982లో ఇతడిని అమెరికన్ అకాడమీ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ వారు గౌరవ సభ్యుడుగా ఎన్నుకున్నారు. ఆయన పేరు పలుమార్లు సాహిత్యంలో "నోబెల్ బహుమతి"కి పరిశీలించ బడింది, కాని ఆ పురస్కారం ఇతనికి దక్కలేదు. యూనివెర్సిటీ అఫ్ లీడ్స్ (1967), మైసూరు విశ్వ విద్యాలయం (1976), ఢిల్లీ విశ్వ విద్యాలయం (1973) మొదలైన విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించాయి. సాహిత్య రంగానికి చేసిన సేవకు గుర్తింపుగా నారాయణ్ భారత "రాజ్య సభ"కు ఆరు సంవత్సరాల కాలానికి నియమితు డైనాడు.ఆయన మరణించడానికి ఒక సంవత్సరం ముందు, 2000లో భారత దేశపు రెండవ అతి గొప్ప పౌరపురస్కారం "పద్మ విభూషణ్" ఆయనను వరించింది. మైసూరులో ఆయన నివసించిన గృహాన్ని 2016లో ఇతని గౌరవ సూచకంగా ఒక మ్యూజియంగా మార్చారు.

## కామాసుర మర్ధినీ!

త్రిమూర్తుల శక్తి స్వరూపిణీ
అమ్మా! జగన్మాతా దుర్గాదేవీ
నీ తేజోమయ శక్తి అద్వితీయం
నీ పుట్టుకే దుష్టుల పాలిట సింహస్వప్నం
శిష్టజన రక్షణే నీ తక్షణ కర్తవ్యం

అబలలను పరిహసించిన నాటి
మహిషాసురుడ్ని అంతం చేసిన తల్లీ!
అరిషడ్వర్గాలు జయించలేని
మానవుల నిర్లక్ష్యాన్ని మౌఢ్యాన్ని
సామాజిక దుర్గుణాలను అంతం చెయ్యి

పురుషాహంకార భావజాలంతో
మహిళల పట్ల చులకన భావంతో
నానాటికీ పేట్రేగిపోతూ...
అడుగడుగునా అబలల్ని, బాలికల్ని
కామవాంఛకు బలి తీసుకొంటున్న
ఆధునిక మహిషాసురుల్ని కాంచు..

చట్టాల లొసుగుల్లో కలుగుల్లో
ఎలుకల్లా దూరి తప్పించుకొంటూ
ధన బలంతో అధికార మదంతో
రొమ్ము విరుచుకు తిరుగుతోన్న
కలియుగ కామాసురుల్ని వధించు

నీ శూలాయుధంతో చీల్చి చెండాడు
స్త్రీజాతి గౌరవం ఇనుమడించేలా
దుష్టశిక్షణతో దునుమాడు మాతా!!

- భీమవరపు పురుషోత్తమ్
రాజమండ్రి,
9949800253

# రెడ్ బుక్‌కు ధీటుగా మనం గుడ్ బుక్

## మంగళగిరి వైసిపి నేతల భేటీలో జగన్

**అమరావతి,(ప్రజామంటలు):** వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేష్ తీసుకొచ్చిన రెడ్ బుక్ అంశంపై జగన్ తొలిసారి స్పందించారు. తాజాగా బుధవారం మంగళగిరిలీ వైసీపీ నేతలంతో జరిగిన భేటీలో జగన్ కీలక ఇందుకు సంబంధించిన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెడ్ బుక్ మెయింటేన్ చేయడం పెద్ద పనా.? అంటూ జగన్ ప్రశ్నించారు. మనం గుడ్ పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుడుదామంటూ పార్టీ శ్రేణులకు జగన్ పిలుపునిచ్చారు.మంచి చేసినవాళ్ల పేర్లను గుడ్‌బుక్‌లో నోట్ చేసుకుందామంటూ జగన్ వ్యాఖ్యానించారు. అప్పుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వచ్చినా ఢీ అంటే ఢీ అనేలా ఉంటామంటూ చెప్పుకొచ్చారు. ఇక ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు రావడం సర్వసాధరమణన్న జగన్ కష్టాల నుంచే హీరోలు పుడతారన్నారు. అసలైన నాయకులు పుట్టేది కూడా ఇప్పుడేనని జగన్ చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగా మంగళగిరలో బలమైన అభ్యర్థి ఉండాలనే ఉద్దేశంతోనే వేమారెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించామని జగన్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. మరి జగన్ తీసుకొచ్చిన గుడ్ బుక్ అంశంపై టీడీపీ శ్రేణులు ఎలా స్పందిస్తాయో చూడాలి.మంగళగిరి నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి.. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలకు పూర్తి భరోసా ఇవ్వాలని భావించామని తెలిపారు. అధికార దుర్వినియోగంతో కార్యకర్తలకు నష్టం చేస్తున్నప్పుడు కచ్చితంగా భరోసా ఇవ్వాలి.. పార్టీ తోడుగా ఉంటుందనే విశ్వాసం కల్పించాలి.. ఆ ఉద్దేశంతోనే ఈసమావేశం ఏర్పాటు చేశాం, పార్టీ పరంగా కొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నామని అన్నారు. అన్నింటికీ తట్టుకుని పార్టీ కార్యకర్తలకు అండగా ఉండే వ్యక్తి ఉండాలని భావించి వేమారెడ్డిని ఇన్‌ఛార్జిగా నియమించామని జగన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయి.. ఐదేళ్లపాలనలో ప్రతి ఇంటికీ మనం మంచిచేశాం.. ప్రతి ఇంటికీ గర్వంగా తలెత్తుకుని వెళ్లగలం.. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నిలబెట్టే పార్టీ వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. బ్జడెట్‌తో పాటు సంక్షేమ క్యాలండర్ కూడా విడుదల చేసే వాళ్లం.. ప్రతినెలలో క్రమం తప్పకుండా బటన్ నొక్కి పథకాలు అమలు చేశామని జగన్ పేర్కొన్నారు. ఇది కేవలం ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పాలనలోనే జరిగిందని తెలిపారు. అనేక సంక్షోభాలను ఎదుర్కొన్నాం.. కోవిడ్ లాంటి మహా సంక్షోభాన్ని ఎదుర్కొన్నాం.. రెండేళ్ల పాటు కోవిడ్‌తో యుద్ధం చేశాం.. రాబడులు తగ్గిపోయాయి, ఖర్చులు విపరీతంగా పెరిగాయని జగన్ చెప్పారు. అయినా ఏ రోజు కూడా సాకులు చూపకుండా పథకాలు అమలు చేశామన్నారు. స్కూళ్లు, ఆస్పత్రులను మార్చాం.. మంచి వైద్యాన్ని గ్రామాలకే తీసుకు వచ్చాం.. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గొప్ప మార్పులు తీసుకు వచ్చాం.. ఎప్పుడూ లేని విధంగా ఉచిత పంటల బీమాను అమలు చేశామని తెలిపారు. వివక్ష లేకుండా, రాజకీయాలు చూడకుండా పథకాలు ఇచ్చాం.. మనకు ఓటు వేయని వారికి కూడా అర్హత ఆధారంగా పథకాలు ఇచ్చాం.. ప్రతి ఇంటి గడప వద్దకే పెన్షన్, రేషన్‌లే కాకుండా పథకాలూ అందించామన్నారు. దిశ యాప్ ద్వారా అక్కచె÷–లలెమ్మలకు భద్రత కల్పించాం.. 10 నిమిషాల్లోపే పోలీసులు వచ్చి భద్ర కల్పించేలా చేశామని వెల్లడించారు. ఇప్పుడు పరిస్థితులు ఏంటో మీరు చూడండి.. ప్రతి అంశంలోనూ తిరోగమనం కనిపిస్తుంది.. వివక్ష, పక్షపాతం కనిపిస్తున్నాయని ఆరోపించారు. ప్రతి ఇంట్లోనూ దీనిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది.. జగన్ పలావు పెట్టాడు.. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు.. ఇప్పుడు పలావూ పోయింది.. బిర్యానీ పోయిందనే చర్చ జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేస్తున్నారు.. ఆరోగ్య శ్రీ అటకెక్కింది.. బిల్లులు చెల్లించడం లేదని వైఎస్ జగన్ అన్నారు. ఆరోగ్య ఆసరాను పూర్తిగా ఎగరగొట్టారు.. కొత్త మెడికల్ కాలేజీలన్నీ వెనకడుగు.. ప్రభుత్వం ఎందుకు ఉందో అర్థం కావడం లేదన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాలి.. సంస్థాగతంగా అత్యంత బలంగా ఉండాలని జగన్ నేతలకు సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయి.. కష్టాల నుంచే నాయకులు పుడతారన్నారు. తనను16 నెలలు జైల్లో పెట్టి తీవ్రంగా వేధించారు.. అయినా ప్రజల ఆశీస్సులతో మనం ముందడుగు వేశాం.. కష్టాలు ఎక్కువ కాలం ఉండవని చెప్పారు. రెడ్‌బుక్ అనేది ఏమైనా పెద్దపనా..? అని జగన్ ప్రశ్నించారు. ఎప్పుడూ లేని దుష్ట సంప్రదాయాన్ని చంద్రబాబు ప్రభుత్వం తీసుకు వచ్చింది.. ఇప్పుడు తాను చేయొద్దని చెప్పినా తమ వాళ్లు కూడా బుక్స్ మెయింటెన్ చేయడం మొదలుపెడుతున్నారు.. అన్యాయం చేసేవారి పేర్లను, అలాంటి అధికారుల పేర్లను రాసుకుంటున్నారు.. అదే సమయంలో తాము గుడ్‌బుక్ కూడా రాసుకోవడం మొదలుపెట్టామన్నారు. పార్టీకి మంచి చేసిన వారిని, కష్టపడే వారి పేర్లను కూడా రాసుకుంటున్నాం.. వారికి తప్పకుండా అవకాశాలు, ప్రమోషన్లు ఉంటాయని జగన్ అన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో మాది ఒంటరి పోరు తేల్చి చెప్పిన ఆమ్ ఆద్మీ పార్టీ

**న్యూఢిల్లీ, (ప్రజామంటలు):** రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయించినట్లు ఆ పార్టీ ప్రతినిధి ప్రియాంక కక్కర్ బుధవారం ప్రకటించారు. బీజేపీని ఒంటరిగా ఎదుర్కోగలిగే సామర్థ్యం ఆప్‌కు ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అతి విశ్వాసం వల్లే హర్యానాలో చుక్కెదురైందని పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పట్టించుకోలేదని, వారికి అతివిశ్వాసం మితిమీరడంతోనే చివరకు ఓటమి చవిచూడాల్సి వచ్చిందని ఆరోపించింది. ఢిల్లీలో పదేళ్లుగా ఒక్క అసెంబ్లీ సీటు గెలవని కాంగ్రెస్‌కు ఇటీవల లోక్‌సభలో మూడు సీట్లు ఇచ్చామని.. అయినప్పటికీ హర్యానా ఎన్నికల్లో మిత్రపక్షాలకు తోడుగా నిలవలేదని ఆప్ విమర్శించింది. హర్యానా ఎన్నికల్లో పొత్తు కోసం ఇండియా కూటమి చేసిన ప్రయత్నాలన్నింటినీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని మండిపడింది. హర్యానా ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమిలో చీలికలు తెచ్చేలా కనిపిస్తోంది. హర్యానా ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునేందుకు ఆప్ తీవ్ర ప్రయత్నం చేసింది. కానీ హస్తం పార్టీ మాత్రం.. రెండు, మూడు సీట్లు కంటే ఎక్కువ ఇవ్వలేమని తేల్చి చెప్పడంతో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా బరిలోకి దిగింది. ఇక కాంగ్రెస్ ఒంటరిగానే అధికారంలోకి వస్తామని ఓవర్ కాన్ఫిడెన్స్‌తో బరిలోకి దిగింది. కానీ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. అనూహ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి.

# ఓడిపోతే ఇవిఎంలది తప్పా ?

హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. హర్యానాలో బిజెపి హ్యాట్రిక్ విజయం సాధించగా కాశ్మీర్‌లో ఇండియా కూటమి గెలిచింది. ఎన్‌సితో పొత్తు ద్వారా కాశ్మీర్‌లో కాంగ్రెస్ కొన్ని సీట్లు సాధించుకో గలిగింది. ఇక హర్యానాలో గెలుస్తారని సర్వేలు చెప్పినా..అనూహ్యంగా బిజెపి పుంజుకుని విజయం సాధించింది.ఇంతవరకు బాగానే ఉన్నా..మరోమారు కాంగ్రెస్ తన అనుమానాలను బయటపెట్టింది. ఇవిఎంల ట్యాంపరింగ్ అంటూ పాత పాట పాడింది. కాశ్మీర్‌లో కూడా ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి గెలిచేది. హర్యానాలో ట్యాంపర్ చేసిన బిజెపి,కాశ్మీర్‌ను మాత్రం వదులుకుంటుందా అన్నదే ప్రశ్న. కాంగ్రెస్ ఆరోపణలు చేస్తే రెండు రాష్ట్రాలపై చేయాలి. వారు గెలిచిన కర్నాటక, తెలంగానల పైనా చేయాలి. కానీ గెలిచిన చోట వదిలి ఓడిన చోట ట్యాంపరింగ్ అంటే ప్రజలు నమ్మడానికి సిద్దంగా లేరు. పదేళ్ల యూపిఎ పాలన అంతా ట్యాంపరింగ్ గెలుపుతో నడిచిందా అన్నది కూడా కాంగ్రెస్ చెప్పాలి. ట్యాంపరింగ్ అనుమానాలపై ఇప్పటికే నివృత్తి జరిగింది. ఇసి పలు సందర్భాల్లో వాటిని ఎలా వినియోగిస్తున్నదీ వివరించింది. టెక్నికల్ టీమ్ వాటిని సరిచూసింది.
ఈ క్రమంలో ఇవిఎంలపై అనుమానాలను మాత్రం బిజెపి కొట్టి పారేస్తోంది. సాంకేతికత అభివృద్ధి చెందిన తరుణంలో దీనిపై అనుమానాలు అక్కర్లేదు. ఇవిఎంల ట్యాంపరింగ్ పై అనుమానాలు వ్యక్తం చేస్తూ..తమను ప్రజలు తిరస్కరించారన్న నిజాన్ని కాంగ్రెస్ అంగీకరించడం లేదని అందరూ గుర్తుంచుకోవాలి. గతంలో అనేకమార్లు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ ఈ విషయంలో ఆనాడు అనుమానాలు వ్యక్తం చేయలేదు. తాజాగా ఇప్పుడు మారోమారు ఇవిఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇవిఎంలతోనే గతంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ నిస్సిగ్గుగా మాట్లాడడం దారుణం కాక మరోటి కాదు. ఇకపోతే కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేస్తున్నప్పుడల్లా ఓటమి చెందుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియాకూటమితో పోవడంతోనే ఈ మాత్రం సీట్లు సాధించగలిగింది.హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి శరాఘాతంగా మారడంతో నెపాన్ని ఇవిఎంలపైకి నెట్టేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓ 30 పార్టీలతో జతకట్టి 'ఇండియన్ నేషనల్ డెవలప్ మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ ఇండియా పేరుతో కూటమిని కట్టి భారతీయ జనతా పార్టీని కొంత మేర నిలువరించగలిగింది. అంతే తప్ప బీజేపీ సారథ్యంలోని 'నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఎ విజయాన్ని మాత్రం అడ్డుకోలేకపోయింది. గత పదేళ్లలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను చూస్తే బీజేపీతో ముఖాముఖి తలపడ్డ అనేక సందర్భాల్లో ఓటమి పాలవుతూ వస్తోందని అర్థమవుతోంది.తాజాగా జరిగిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒంటరిగా బీజేపీని ఢీకొట్టలేక హర్యానాలో చతికిలపడగా.. జమ్ము–కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ తో జతకట్టి గెలుపును సొంతం చేసుకుంది. ఇంకా లోతుగా వెళ్తే.. ఇక్కడ బీజేపీతో కాంగ్రెస్ నేరుగా తలపడ్డ చోట్ల కమలదళానిదే పైచేయి. కాంగ్రెస్ పోటీ చేసిన 39 సీట్లలో కేవలం 6 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది. కాంగ్రెస్ గెలిచిన సీట్లలో ఒక్కటి కూడా హిందూ జనాభా ఎక్కువగా ఉన్న సీటు లేదు. గెలిచిన అభ్యర్థుల్లో ఒక్కరు కూడా హిందువు లేరు. దీన్ని బట్టి ఆ కొన్ని సీట్లు కూడా నేషనల్ కాన్ఫరెన్స్ పుణ్యమే అని స్పష్టమవుతోంది. హర్యానాలో జాట్–దళిత–మైనారిటీ కాంబినేషన్‌తో ఒంటరిగా గెలుపొందాలని చేసిన ప్రయత్నం చాలావరకు కలిసొచ్చినా.. జాటేతర వర్గాలు బీజేపీ వైపు ఏకీకృతం కావడంతో అనుకున్నది సాధించలేకపోయింది. కనీసం ఆమ్ ఆద్మీ పార్టీ, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, బహుజన్ సమాజ్ పార్టీలలో ఏ ఒక్క పార్టీతో పొత్తు పెట్టుకున్నా పరిస్థితి మరోలా ఉండేదని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఎందుకంటే బీజేపీ,
కాంగ్రెస్ సాధించిన ఓట్ల శాతంలో వ్యత్యాసం 1 శాతం కంటే తక్కువే. బీజేపీ 39.94 శాతం ఓట్లతో 48 సీట్లు గెలుపొందగా, కాంగ్రెస్ 39.09శాతం ఓట్లు సాధించినప్పటికీ 37 సీట్లకే పరిమితం కావాల్సి వచ్చింది.
అనేక నియోజకవర్గాల్లో గెలుపోటముల మధ్య తేడా వందల్లోనే ఉంది. ఈ పరిస్థితుల్లో ఏ ఇతర పార్టీతో జతకట్టినా కాంగ్రెస్ అధికారం సాధించగలిగేదని స్పష్టమవుతోంది. జాతీయస్థాయిలో బీజేపీని ఓడించడమే ఏకైక లక్ష్యంగా 30 పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన కాంగ్రెస్, అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో కొన్నిచోట్ల మాత్రం తాను మాత్రమే గెలవాలి.. మరొకరికి భాగం ఉండరాదు అన్నట్టుగా వ్యవహరించింది. తనకు తగిన బలం లేదు అనుకున్న రాష్ట్రాల్లో మాత్రమే స్థానికంగా బలంగా ఉన్న ప్రాంతీయపార్టీలతో జట్టుకట్టి పోటీ చేస్తోంది. 2022లో మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో బీజేపీతో కాంగ్రెస్ నేరుగా తలపడి ఓటమిపాలైంది. ఉత్తరాదిన హిమాచల్‌లో మాత్రమే గెలుపొందగలిగింది. తెలంగాణలో విజయం సాధించినప్పటికీ.. అక్కడ పోటీపడింది కేవలం బీజేపీతో మాత్రమే కాదు. అప్పటి వరకు తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితితో తలపడి ముక్కోణపు పోటీలో 39 శాతం ఓట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. ఈ లెక్కన చూస్తే బీజేపీతో నేరుగా తలపడడంలో కాంగ్రెస్ తడబడుతోందని స్పష్టమవుతోంది. ఓ ఇద్దరు ముగ్గురిని వెంటేసుకుని వెళ్తేనో.. లేకపోతే ముక్కోణపు పోటీ లేదా బహుముఖ పోటీ ఉన్నప్పుడో కాంగ్రెస్ విజయాలు సాధించగల్గుతోంది. ఈ విజయాలను విశ్లేషించుకుని కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగాలి. ఇవిఎంలపై నెపాన్ని నెట్టేసి, అది మోడీ కుట్ర అంటూ సాగితే ప్రజలు స్వాగతించరని గుర్తించాలి. హర్యానాలో ఓటమి గుణపాఠం కావాలి. మరింత పట్టుదలగా పనిచేయాలి. అధికారం ఉన్న రాష్ట్రాల్లో ఆదర్శ పాలన అందించాలి. ఢిల్లీ ప్రదక్షిణలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. చీటికిమాటికీ మంత్రులు, ముఖ్యమంత్రులను ఢిల్లీకి పిలిపించుకునే సంస్కృతి పోవాలి. కాంగ్రెస్ తన లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగితేనే ప్రజలు ఆదరిస్తారు.

# పాత గూడూరు వాసికి టీచరు ఉద్యోగం

జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :



జిల్లా ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామ వాసి అయిన ముక్తి కవిత ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో జగిత్యాల జిల్లా స్థాయిలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో 77.30 మార్కులతో రెండవ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. అంతే కాకుండా లాంగ్వేజ్ పండిట్ తెలుగు విభాగంలో కూడా 77.30 మార్కులతో జిల్లా స్థాయిలో ఏడవ ర్యాంక్ సాధించారు. తాను సాధించిన రెండు ఉద్యోగాలలో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని ఎంపిక చేసుకున్నారు. హైదరాబాద్ లో అక్టోబరు 9 బుధవారం రోజున ఎల్బీ స్టేడియంలో సిఎం సమక్షంలో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ ఎంపిక పత్రం అందుకున్నారు.తన విజయంలో అమ్మ, అక్క , భర్త మరియు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మరువలేనిదని తెలిపారు.రైతు కుటుంబం నేపథ్యం నుంచి వచ్చిన కవిత ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, స్నేహితులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కవిత ఇప్పటికే నిజామాబాద్ జిల్లా బాల్కొండలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచరుగా పని చేస్తూ ఉండటం కొసమెరుపు.

# యువతకు, ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :




శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు " పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ మరియు షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ నాడు సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను ,షార్ట్ ఫిలింను సిడిలో లేదా పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయగలరని మనవి. జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను స్టేట్ కాంపిటేషన్ గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.



# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడేది బిఆర్ఎస్ పార్టీ

## -చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల అక్టోబర్ 09 (ప్రజా మంటలు)

చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దండుగుల రాజం గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతునికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున రెండు లక్షల రూపాయల చెక్కును మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేసారు. సుంకె రవిశంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దండుగుల రాజం పార్టీకోసం ఎనలేని సేవలు %ఖ%నదించరని, భారతదేశంలో 60 లక్షల సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీబిఆర్ఎస్ అని, పార్టీ దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్త చనిపోయిన ఆదుకోదని అన్నారు. వారి వెంట సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పొనుగోటి కృష్ణారావు, బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, చొప్పదండి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు బందారపు అజయ్ కుమార్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొత్తూరు స్వామి, గ్రామైక్య సంఘం అధ్యక్షుడు భరసా సీనియర్ నాయకులు అంకం రాజేశం,కొండగట్టుదేవస్థానం డైరెక్టర్ఒల్లాల లింగాగౌడ్, యువజన సంఘం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, నాయకులు పర్లపల్లి ఆనందం, ఏగుర్ల తిరుపతి, బొడ్డు రమేష్, చెక్కపెల్లి స్వామి రెడ్డి,మల్యాల మహిపాల్, బైరి వెంకటి, సరిపల్లి రత్నాకర్, పులి శ్రీనివాస్, బోనగిరి లక్ష్మీ నర్సయ్య, బండపల్లి అంజన్ కుమార్, పర్లపల్లి ప్రభుదాస్,దీకొండ చంద్రశేఖర్, సల్మాన్, పాదం శ్రీనివాస్, చందు,హరేందర్, మండల టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి

## బుగ్గారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

బుగ్గారం అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా బుగ్గారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిది లోని ఉన్న గ్రామాల్లో దసరా పండుగను ప్రశాంతంగా, ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు కావలసిన భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సీ.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ శ్రీధర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.









# శ్రీ భక్తాంజనేయ విజయదుర్గా మాతను దర్శించుకున్న ప్రభుత్వ విప్

గొల్లపల్లి అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :



గొల్లపల్లి మండల కేంద్రం లోని దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ భక్తాంజనేయ దేవస్థానంలో విజయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహిం%ష%హచారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్క నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, డైరెక్టర్లు నాయకుల, కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# కాళరాత్రి దేవిగా దర్శనం

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

ధర్మపురి అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :

ధర్మపురి క్షేత్రస్థ శ్రీరామ లింగేశ్వర ఆలయంలో నిర్వ హిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా బుధ వారం శ్రీశారదామాత కాళరాత్రి మాత రూపధారిణియై అవతరించి, ప్రత్యేక పూజలందుకున్నది. దుర్గామాత సప్తమ స్వరూపం కాళరాత్రి దేవిగా ప్రసిద్ధి గాంచింది. ఆమె శరీరం ఘనాంధకార సమంగా కాలవర్ణంగా ఉంటుంది. శిరోజాలు చెల్లా చెదురై ఉంటాయి. గళ సీమలో విద్యుత్ సమంగా భాసిల్లే హారం, గోళాకార బ్రహ్మాండ సమ త్రినేత్రాలు, నాసిక నుండి భయంకర ప్రజ్వలిత జ్వాలలు బహిర్గతమయ్యే రూపం ఆమెది. గార్ధభ వాహనయై, పైకి లేచి ఉన్న దక్షిణ హస్తం వరద హస్తం ద్వారా వరాలను ప్రసాదిస్తుంది.



దక్షిణంగా క్రింది భాగంలోని చేయి అభయ ముద్రలో, వామభాగంలో పైకి లేచిన చేయిలో లోహకంటకం, క్రింది హస్తంలో ఖడ్గమూ ఉంటాయి. కాళరాత్రి దేవి రూపం చూడ భయంక రంగా ఉన్నా, సర్వదా అమె శుభ ఫలాలనే అందిస్తుంది. అందుకే ఆమెను శుభంకరి అంటారు. నవరాత్రులలో ఏడవ దినానికి ప్రత్యేకత ఉంది. ఏడవ దినాన సాధకుని మనస్సు, సహస్రాకార చక్రంలో (మిగతా లయమై ఉండి, సాధకునకై బ్రహ్మాండం లోని సిద్ధి ద్వారాలన్నీ తెరుచు కుంటాయి. అతని మనస్సు కాళరాత్రి దేవి స్వరూపంలో లయమై ఉంటుంది. తద్వారా పాప, విఘ్న సర్వస్వం నశిస్తాయి. కాళరాత్రి దేవి దుష్టులను నాశనం చేస్తుంది. దైత్య దానవ రాక్షస భూత ప్రేతాదులు జనని నామ స్మరణ మాత్రం చేతనే పారిపోతాయి. ఈమె ఉపాసన వల్ల అగ్ని, జంతు, శతృ, రాత్రి భయాలుండవు. యమ, నియమ, సంయమాలను పాటించి ఆమెను ఉపాసించాలి.

కాళరాత్రి దేవికి ప్రత్యేక పూజలు
బుధ వారం రామలింగేశ్వరాంతర్గత శారదా దేవి మందిరాన దేవ స్థానం ఇఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్, కిరణ్, సీ. అ. శ్రీనివాస్ పర్యవేక్షణలో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ నేతృత్వంలో, పాలెపు సందీప్ శర్మ, నంబి అరుణ్, దేవళ్ళ సాయి, అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ తదితరులు కలశ, గణపతి పూజలు, చతుష్షష్ఠి పూజలు, సప్త శతి పారాయణాలు, లలితా సహస్రనామ పారాయణాలు, లలితా అష్టోత్తర కుంకుమార్చనాది ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ కార్య క్రమంలో అధిక సంఖ్యాకులైన భక్తులు పాల్గొన్నారు. అలాగే శ్రీనర్మదేశ్వర మందిరంలో ప్రతిష్ఠిత దుర్గామాతకు వేదవిదులైన చంద్రమౌళి శర్మ ఆధ్వర్యంలో, టిటిడిలో కాసర్ల వంశీ కృష్ణ, బాలకృష్ణ, వంశీకృష్ణ ఆధ్వర్యంలో లలితా సహస్ర నామార్చనలు, చండీ పారాయణం, చతుషష్ఠి పూజలు, సామూహిక రుద్రాభిషేకం నిర్వహించారు. దుర్గ గాయత్రి శివాలయంలో సీతారామశర్మ, కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ప్రత్యేక పూజాదులు నిర్వహించారు.

# శక్తి శాలి భారత్ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ ధ్యేయం

## ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ వ్యవస్థా ప్రముఖ్ తిరుమల్ జీ

జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :





శక్తి శాలి భారత్ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ ధ్యేయమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థా ప్రముఖ గంటా తిరుమల్ జీ అన్నారు. ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా విజయదశమి ఉత్సవం బుధవారం పట్టణంలోని గీతా విద్యాలయం మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త గా విచ్చేసిన తిరుమల్ జి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ప్రారంభించి ఈ విజయదశమి ఉత్సవంతో 100 సంవత్సరములు పూర్తి అయిందన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ పునర్నిర్మాణమే ధ్యేయంగా ఆర్ఎస్ఎస్ ను డాక్టర్ హెడ్గేవార్ స్థాపించారని తెలిపారు. విజయదశమి ఉత్సవం రోజు శక్తి ఉపాసన ముఖ్య ఉద్దేశంగా ఉంటుందన్నారు. వ్యక్తులు కాని, సమాజం కానీ, దేశం గానీ శక్తివంతంగా ఉంటేనే మన మాట చెల్లుబాటు అవుతుందన్నారు. శక్తివంతమైన దేశ నిర్మాణం కోసం ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్పు చేసుకోవాలని సూచించారు. చుట్టూ శత్రు దేశాలు ఉన్నప్పటికీ అతి చిన్న దేశమైన ఇజ్రాయిల్ అత్యంత శక్తివంతమైన తీవ్రవాదులను మట్టి కనిపిస్తున్న తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉందన్నారు. ఇజ్రాయిల్ లోని ప్రతి వ్యక్తి ఒక సైనికుడేనని, ప్రతి వ్యక్తి ఒక దేశభక్తుడేనని అలాంటి దేశానికి ఎంతటి ఆపద వచ్చిన సులభంగా ఎదుర్కొంటుందన్నారు. దేశంలోని ప్రజల్లో ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ దేశానికి ఆపద వస్తే ఒకే తాటిపై నిలబడే సంస్కృతిని అలవర్చుకోవాలని సూచించారు. అంతకుముందు స్వయం సేవకులు ఈ గీత విద్యాలయం నుండి బయలుదేరి పట్టణంలోని ప్రధాన వీధుల గండ పథ సంచలనం (రూట్ మార్చ్) భారతీయ వాయిద్యాలతో నిర్వహించిన ఈ పథసంచరం పట్టణ వాసులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ సంఘచాలక్ డాక్టర్ భీమనాథ్ని శంకర్, జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి, నగర సంఘ చాలక్, జీడిగే పురుషోత్తం జిల్లాలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వార్షిక శుక్రవారోత్సవానికి ఏర్పాట్లు

## భక్తుల భాగస్వామ్యంతో ప్రత్యేక పూజలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :
వైవిధ్యాలు గల పలు దేవాలయాల సముదాయంతో వెలుగొందుతున్న ప్రాచీన సుప్ర సిద్ధ గోదావరీతీరస్థ తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఏడాది పాటు నిర్వహించే వార్షిక శుక్రవారోత్సవాన్ని అక్టోబర్ 11వ తేదీ నుండి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నారు. శ్రీమహావిష్ణువు దుష్టశిక్షణ, శిష్టరక్షణకై ఎత్తిన ప్రతి అవతారంలోనూ శ్రీహరి వెంట శ్రీదేవి ఆదర్శ సతిగా అవతారాలు దాల్చింది. అందుకే శ్రీమహావిష్ణువు తన వక్షస్థలంలో శ్రీదేవికి శాశ్వత నివాస స్థానాన్ని కల్పించి ఇతోధిక ప్రేమాభిమానాలను చాటిచెప్పారు. క్షీరోద సంభవాం... పాలసముద్రంలో జన్మించిన లక్ష్మీదేవి ప్రీతిపాత్రుడై క్షీరాబ్ధిపై శయనించిన వైకుంఠవాసునికి లక్ష్మీదేవి జన్మస్థానమైన క్షీరమంటే అత్యంత ఇష్టము. అందుకే మహావిష్ణువు క్షీరాభిషేకానికి సంతుష్టుడై, సకల కోర్కెలు నెరవేరుస్తాడని ప్రతీతి. కృతేతు నారసింహా భూత్ త్రేతాయం రఘునందన... ద్వాపరే వాసుదేవశ్చ కలౌ వేంకట నాయకః, కృతయుగంలో శ్రీనృ సింహునిగా, త్రేతాయుగంలో శ్రీరామునిగా, ద్వాపరయు గంలో శ్రీకృష్ణునిగా, కలియుగంలో శ్రీవేంకట నాయకునిగా అవతరించాడు శ్రీమహావిష్ణువు, శ్రీయాధ్య స్థిత వక్షసం... లక్ష్మీదేవి నివాస స్థానమైన వక్షము గల శ్రీవేంక టేశ్వరునికి, భృగువారే హరే: ప్రియం... లక్ష్మీవారమైన శుక్రవారం నాడు క్షీరాభిషేకం సర్వశ్రేష్టం మరియు స్వామి వారికి ప్రీతిపాత్రము.
తనకిష్టమైన దానిని సమర్పించే వారికి ఇష్టమైనవి ఇచ్చే వరదుడు అయిన శ్రీవేంకటేశ్వరుని శుక్రవారోత్సవ సందర్భంగా నిర్వహించే క్షీరాభిషేకం విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నది. గ్రహదోష, గృహదోష, సర్వబాధ నివారణకు, సర్వాభీష్ట సిద్ధికి, ఆయురారోగ్య, ఐశ్వర్య, వ్యాపారాభివృద్ధికై ధర్మపురి క్షేత్రంలోని దేవస్థానంలో గల ప్రధానాలయమైన శ్రీవేంక టేశ్వర స్వామి దేవాలయంలో కలియుగ దైవానికి వార్షిక శుక్రవారోత్సవం 11వ తేదీ శుక్రవారం నాడు ప్రారంభం కానుంది. ఆ రోజు మొదలుకొని సంవత్సర కాలం పాటు ప్రతి శుక్రవారం క్షీరాభిషేకం, కుంకుమార్చన, మూల మంత్ర జపము, సహస్ర నామార్చనతో పాటు, వ్యాపారాభివృద్ధికై ప్రత్యేకించి శ్రీలక్ష్మీ జపము నిర్వహిస్తున్నారు. దీనికై టికెట్లు తీసుకున్న భక్తులకు పూజలు జరిపి వారికి స్వామివారి ఫోటో, ప్రసాదం అందించ బడుతుందని, ప్రతివారం కార్యక్రమంలో పాల్గొన జాలని భక్తులకు, గోత్ర నామాలతో పూజలు నిర్వహిస్తామని లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఎసి,ఇఓ శ్రీనివాస్ తెలిపారు.

మహాలక్ష్మీ హెూమ కార్యక్రమం

ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 11నుండి సంవత్సరం పాటు శుక్రవారాల రోజున ధాన్యభివృద్ధికి, రుణ విమోచనకు, ఆరోగ్యాభివృద్ధికి, ఉద్యోగ ప్రాప్తికి, మనశ్శాంతికి, వివాహం కావడానికి లక్ష్మీ హెూమ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇఓ శ్రీనివాస్ తెలిపారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 నుండి 11.30 వరకు జరిగే ఈకార్యక్రమంలో ఒక సారి చెల్లింపుతో సంవత్సరం వారి గోత్రనామాలతో లక్ష్మీహెూమం నిర్వహింపజేసి, చీర, ఉత్తరీయం, ఫోటో, లడ్డూ, లక్ష్మీ యంత్రం ప్రసాదము అందజేస్తామని ఆయన వివరించారు.

"వార్షిక క్షీరాభిషేకము" ప్రతి శుక్రవారము జరుగును.

దీనికి ఒక వారము రూ? 300/- చొప్పున 9 వారాలకు రూ? 2700/- లు కాగ కేవలం రూ? 2600/-ల టిక్కెట్టు తీసుకున్న వారికి 50 వారాలకు పైగా అనగా ఒక సంవత్సరము క్షీరాభిషేకము, అర్చన జరిపి ప్రసాదము ఇవ్వబడును.
సుదర్శన హవనము శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయములో జరుగును. "సుదర్శన హవనము" ఒక సంవత్సరమునకు రూ?16,516/- ల టిక్కెటు ఒకేసారి తీసుకొన్నచో 50 వారాలకు



పైగా అనగా ఒక సంవత్సరము సుదర్శన హవనము జరిపి ప్రసాదము ఇవ్వబడును.

ప్రతి శుక్రవారము క్షీరాభిషేకము తర్వాత అభీష్టసిద్ధికి ఆయురారోగ్య ఐశ్వర్యప్రాప్తికి, ఉద్యోగానికి, మనశ్శాంతికి, వివాహము కావటానికి, పుత్ర సంతాన ప్రాప్తికి మహలక్ష్మీ హవనము ఉదయం 8-30 గం.లకు జరుగును. దీనికి ఒక వారము రూ 1000/-ల టిక్కెట్టు చొప్పున 5 శుక్రవారాలకు రూ5000/- లు కాగ రూ 5160/-ల టిక్కెట్టు తీసుకొనిన యెడల 50 శుక్రవారాలకు పైగా అనగా ఒక సంవత్సరము వరకు లక్ష్మీహవనము జరిపి మహాలక్ష్మీ అమ్మవారి ప్రసాదము ఇవ్వబడును ప్రత్యేక కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించి, తీర్థప్రసా దాలు స్వీకరించి, దైవకృపకు పాత్రులై ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని ఇఓ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

### తెలంగాణ మానవ హక్కుల కమిషన్‌లో బతుకమ్మ, దసరా పండుగ వేడుకలు

హైదరాబాద్, అక్టోబర్ 09 ( ప్రజామంటలు ) :




తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కార్యాలయ ప్రాంగణంలో అమ్మవారి పూజ మరియు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కమిషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరితంగా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించారు. వేడుకలు దుర్గమ్మ పూజతో ప్రారంభమయ్యాయి, ప్రసాద వితరణ అనంతరం బతుకమ్మ సంబరాలు జరిగాయి. దీనిలో మహిళా సిబ్బంది అందంగా పూలతో బతుకమ్మను అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ వేడుకలను హర్షోత్సాహంతో జరిపారు. సిబ్బంది సమిష్టిగా దుర్గమ్మ ఆశీర్వాదాలు కోరుతూ ఐక్యత, బలాన్ని మరియు శ్రేయస్సును ఆరాధించారు.

### కేరళ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో జిల్లా విద్యార్థినులు నృత్య ప్రదర్శన

జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :



కేరళ లోని అనంత పద్మనాభ స్వామి (తిరువనంతపురం)దేవాలయం లో జరిగిన విజయదశమి బ్రహ్మోత్సవాల్లలో జగిత్యాలకు చెందిన మేదిని లలిత కళా క్షేత్రం విద్యార్థినిలు 12 మంది నృత్య ప్రదర్శన చేసి, ప్రేక్షకులను అలరించారు. ఈ వీరు భరత నాట్య బాణీలో నాట్యం ప్రదర్శించారు. దానికి గాను తెలంగాణ రాష్ట్రము నుండి తెలుగు వారు కూచిపూడి వారు భరతనాట్యం చేయడం వారికి చాలా ఎంతో ఆనందం కలిగించి అన్నారు. వారిని మలయాళ అర్చకులు వైష్ణవ సాంప్రదాయంలో వేదమంత్రాలతో గురువులను పిల్లలను ఆశీర్వాదం అందించారు. ప్రతి సంవత్సరం రావాలని కోరారు. ప్రధార్శన అనంతరం గురువులను విద్యార్థులు లను ఆలయం వారు మెమంటో సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో గురువు లు నాట్యసామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్, గురు దేవులు మేదిని భుజంగారావు మరియు మలయాళ ఆలయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ ప్రముఖులు విద్యార్థినిలను అభినందించారు.

# సుప్రీంకోర్టుకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి తీరు

### మాదిగలను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దోమల గంగారం

### ఎమ్మార్పీఎస్ నిరసన ర్యాలీ

జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :
జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ నియమాకాలు చేపట్టడాన్ని నిరసిస్తూ, స్థానిక తహశీల్ చౌరస్తా నుండి ర్యాలీ ప్రారంభించి ,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అక్కడనుండి నుండి నల్ల జెండాలతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ కలెక్టరేట్ వరకు ఎమ్మార్పీఎస్ నాయకులు కేరుకున్నారు. కాలక్టరేట్ లోని అధికారులకు ఈమేరకు వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారం మాట్లాడుతూ మాట్లాడుతూ సుప్రీంకోర్టు కు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, సుప్రీంకోర్టు ఆగస్టు 1 వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు చెప్పిందదని ఆ



తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని అందరికన్నా ముందు తీర్పును స్వాగతిం%ఎ%చి, నేడు దానికి విరుద్ధంగా డీఎస్సీ ఫలితాలు విడుదల చేసి, నియామక పత్రాలను కూడా అందజేయడం దురాదృష్టకరమని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేటు పల్లి లక్ష్మణ్ ఉపాధ్యక్షులు బోనాగిరి కిషన్ జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి నక్క సతీష్ కో ఇన్చార్జి పొడేటి సునీల్,జిల్లా కార్యదర్శి కొల్లూరి సురేందర్, సీనియర్ నాయకులు బాలే శంకర్,వారణాసి తిరుపాలయ్య ,సంగేపూ ముత్యం, తదితరులు పాల్గొన్నారు



### దళిత బంధు రెండవ విడుత నిధులు వెంటనే విడుదల చేయాలి

### - రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కి దళిత రత్న అవార్డు గ్రహీత ప్రభువినతి

జమ్మికుంట అక్టోబర్ 09 ( ప్రజామంటలు ) :
హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులకు రెండో విడత రాని లబ్ధిదారులకు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగారిగారి ప్రీతం ను హైదరాబాదులోని డి ఎస్ ఎస్ భవన్లోని తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దగాపడ్డ దళిత బంధు రెండో విడత పథకాన్ని వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగిందని దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ ప్రభు అన్నారు.
ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ, నాటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి దళిత బంధు పథకం ప్రవేశ పెట్టారని ఆ పథకం ద్వారా నియోజక వర్గంలో ఒక్కక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మంజూరు చేయగా అట్టి పథకంలో మొదటి విడుతలో ఐదు లక్షలవిడుదల చేయగా, వివిధ వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్న తరుణంలో షాపులకు అద్దె కట్టలేని పరిస్థితుల్లో అదనంగా అప్పులు చేస్తూన్నారని, రెండో విడత 5 లక్షల రూపాయలు విడుదల చేస్తే వారి జీవితాలు అభివృద్ధి చెందుతాయనే ఆశతో నెట్టుకుంటూ వస్తున్నారని అన్నారు.
మిగత రెండో విడత లబ్ధిదారులు సుమారు 5 వేల మందికి శాసనసభ ఎన్నికల కోడ్ నిలిపివేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచిన హుజురాబాద్ నియోజకవర్గం లోని దళితులకు రెండో విడత దళిత బంధు కోసం లబ్ధి దారులు వివిధ ప్రజా సంఘాలు , దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టిన దళిత బంధు రెండో విడత పథకాన్ని వెంటనే విడుదల చేసి లబ్ధిదారులను ఆర్థికంగా ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కు విజ్ఞప్తి చేశారు.



### మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

లక్షెట్టిపేట అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :
మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నిధులతో అమలుపరుస్తున్న సబ్సిడీ పథకాలను తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులందరూ వినియోగించుకోవాలని తద్వారా ఆర్థిక స్వావలంబన సాధించే దిశలో అడుగులు వేయాలని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మరి మాజీ చైర్మన్ మరియు తెలంగాణ ఫిషరీస్



సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు లక్షెట్టిపేట మండలం దౌడేపల్లి గ్రామంలో స్థానిక ప్రాథమిక మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు మరియు మహిళా మత్స్య సహకార సంఘాల ప్రతినిధుల సంయుక్త సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు పిట్టల తిరుపతి ముదిరాజ్, ప్రకృతి పర్యావరణ సంస్థ జిల్లా సమన్వయకర్త తాళ్లపల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి దేవేందర్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు వెంకటేష్ తదితరులు కూడా పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయల భారీ నిధులతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన అనే పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నదని ఈ పథకంలో మహిళ లబ్ధిదారులకు 60 శాతం సబ్సిడీ మరియు పురుష మత్స్యకారులకు 40 శాతం సబ్సిడీతో అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయని వీటిని మత్స్య సహకార సంఘాలలో సభ్యులుగా కొనసాగుతున్న మత్స్యకారులు అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో గ్రామస్థాయి హత్య సహకార సంఘాలు చొరవ చూపాలని పిట్టల రవీందర్ సూచించారు. మత్స్యకారులు కేవలం చెరువుల్లో చేపలు పెంచడానికి మాత్రమే పరిమితం కాకుండా చేపల ఆహారాన్ని వివిధ రూపాలలో మార్కెట్కు మరియు వినియోగదారులకు పరిశుభ్రమైన పద్ధతిలో అందే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని ఆయన సూచించారు.
చేపల వ్యర్థాల నుండి సేంద్రియ ఎరువులను పురుగుల మందులను తయారు చేసే ఆధునిక ప్రక్రియను ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. స్థానిక మత్స్యకారులు చేపలు పెంచుతున్న స్థానిక గ్రామ చెరువును సందర్శించిన పిట్టల రవీందర్ చెరువుల్లో చేపల ఉత్పాదకతను పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై మత్స్యకారులకు పలు సూచనలు అందించారు. పాత కొమ్ముగూడెం గ్రామంలో జనార్ధన్ అనే మత్స్యకారుడు నిర్వహిస్తున్న బ్యాక్యార్డ్ ఫిషరీస్ యూనిట్ను ఈ సందర్భంగా సందర్శించారు.

### గాంధీలో బతుకమ్మ వేడుకలు, దసరా పూజలు

సికింద్రాబాద్ అక్టోబర్ 09 ( ప్రజామంటలు ) :



గాంధీ ఆసుపత్రి లో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే విజయదశమి దుర్గామాత పూజలు కూడ నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి మెయిన్ బిల్డింగ్ ఎదుట మహిళా సిబ్బంది రంగు, రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను పెట్టి, సాంప్రదాయ దుస్తులు ధరించి, పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. గాంధీ ఫార్మసీ డిపార్ట్ మెంట్ లో విజయదశమి దుర్గామాత పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పూజల్లో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజకుమారి, ఆర్ఎంఓ వన్ డాక్టర్ శేషాద్రి, డా.రజనీ,ఫార్మసీ ఇంచార్జీ సుధాకర్ రెడ్డి, టీఎన్జీవో ప్రెసిడెంట్ ప్రభాకర్, ప్రతినిధులు శాంతారాణి, స్వప్న, శ్రవణ్, విశ్వనాథ్,హెల్త్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఎంఓ లు, సీఎంఓలు, మినిస్టిరీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.




## కాన్షిరాం18వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 9( ప్రజా మంటలు) :
కోరుట్ల నియోజకవర్గంలో కాన్షిరాం 18 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ నాయకులు బొబ్బిలి కిషోర్, బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజ్యాధికారం లక్ష్యంగా ధర్మసామాజ్ పార్టీ కొనసాగుతుందన్నారు, కాన్షిరాం కలలు కన్నా రాజ్యం, ఈ అణగారిన వర్గాలకు అయన చేసిన మేలు, బహుజనులకు రాజ్యాధికార%శీ% అనే అంశం, చివరి శ్వాస వరకు కాన్షిరాం గారి అడుగు జాడల్లో బడుస్తామని అన్నారు. కార్యక్రమంలో బొబ్బిలి కిషోర్, శివ, కోటేష్ బాబు, శ్రీధర్, గంగరాజ%శీ%. గణేష్, రవి, తదితరులు పాలుగోన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :





ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, ఇబ్రహీంపట్నం గ్రామాలలోనిదుర్గాదేవి లను దర్శించుకుని,అన్నదాన కార్యక్రమలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ బోరిగం రాజు,వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్, ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు పోనకంటి వెంకట్, ఎంపీటీసీ జలేష్, బండి రాజేష్, ఇట్టేడి శ్రీనివాస్ రెడ్డి, మేడికొండ రమేష్, కాస సంజీవ్, గూడ రాజు, జేసీబీ శంకర్, ధ్యావతి విజయ్, గడ్డం శంకర్ రెడ్డి, రాగుల గణేష్, తిపిరి అశోక్, గుమ్మలా రమేష్, కట్ట మనోజ్, రామానుజం, వాల్గాట్ నరేష్, పురుషోత్తం, రామరాజు,మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## నెల 13 నుండి నడవనున్న కాజీపేట - దాదర్ రైలు
## ఎంపీ అర్వింద్ విజ్ఞప్తి మేర రైలు ప్రారంభం

కోరుట్ల అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :
గత తొమ్మిది నెలల నుండి అయోధ్య ప్రయాణికుల కోసం రద్దు చేయబడ్డ కాజీపేట – దాదర్ (07195/96) రైలు ఎట్టకేలకు మళ్లీ పట్టాలెక్కనుంది. దీంతో నిజామాబాద్ పార్లమెంట్ లోని జగిత్యాల, కోరుట్ల,మెట్పల్లి, ఆర్మూర్, నిజామాబాద్ ప్రాంతాల నుండి వివిధ పనుల అవసరాలకు ముంబై వెళ్లనున్న ప్రయాణికుల బాధలు తప్పనున్నాయి. గత తొమ్మిది నెలల క్రితం అయోధ్య కొరకు రద్దు చేయబడ్డ ఈ రైలు నడపాలన్న డిమాండ్ గత కొంతకాలంగా వినిపిస్తోంది . ఇట్టి రైలును పునరుద్ధరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను, ఉన్నతాధికారులను పలుమార్లు కోరిన సంగతి తెలిసిందే. గత 15 రోజుల క్రితం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎంపీ అర్వింద్ మరో మారు రైల్వే మంత్రిని కలిసి ఎట్టి పరిస్థితుల్లో రైలు ప్రారంభించేలా తగిన చర్యలు చేపట్టాలని మంత్రిని ఆయన కోరారు. అట్టి భేటీలోనే అది కొద్ది రోజుల్లో ఈ రైలు పునః ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దాని కనుగుణంగా రైల్వే ఉన్నతాధికారులు కాజీపేట –దాదర్ (07195/96) రైలును మొదట నవంబర్ 28వ తారీకు వరకు పొడిగించారు. విషయం తెలుసుకున్న అర్వింద్ ఈ రైలును నిరంతరం రెగ్యులర్ ట్రైన్ గా నడిపించాల్సిందేనని రైల్వే అధికారులను పట్టుపట్టారు. దీంతో ఎంపీ అర్వింద్ కోరిక మేరకు ఈ రైలు జనవరి 30వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు రైల్వే అధికారులు తాజాగా ఉత్తర్వులు ఇచ్చారు. తాజా ఉత్తర్వుల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలిపారు.

## దుర్గా యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఏర్పాటు చేసిన గజమాలకు ప్రత్యేక ఎదురుకోలు స్వాగతం

కోరుట్ల అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :



దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేసిన గజమాల కోసం ఆహ్వానం పలికేందుకు జగిత్యాల పట్టణం నుండి ప్రత్యేక యువ మహిళా విభాగం ను దుర్గా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.
మంగళవారం రాత్రి అమ్మవారికి గజమాల ప్రత్యేకంగా తయారు చేపించి, కళాకారుల నృత్యాలచే వైభవంగా ఎదురుకోలు యాత్ర పట్టణంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుండి గజమాలను ట్రాక్టర్ లో ర్యాలీగా ఊరేగించేందుకు జగిత్యాల పట్టణం నుండి ఒక యువ మహిళ కళాకారిణీల దుర్గా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో మహిళా కళాకారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. రెండవ సంవత్సరం, గజమాలకు స్వాగతం పలికేందుకు వచ్చిన యువ మహిళ కళాకారులను దుర్గా యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్గా యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు జాగిలం కరుణాకర్ దుర్గా యూత్ సభ్యులు, మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలి

**– ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**



కోరుట్ల అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :
దేశ అత్యున్నత న్యాయస్థాన మైన సుప్రీం కోర్టు ఆగస్టు ఫస్ట్ న ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై ఇచ్చిన సంచలనాత్మక తీర్పును గౌరవిస్తూ తెలంగాణ అసెంబ్లీ నిండు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రిని కోరారు.బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిస్సీ ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు చేస్తున్న నిరసనలో భాగంగా అంబేద్కర్ మాదిగ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ ఆద్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అన్ని ప్రభుత్వ రంగాలతో పాటు డిఎస్సీ లో సైతం వర్గీకరణ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకోవాలని ఈరోజు ఇవ్వనున్న డిఎస్సీ నియామకపు పత్రాలలో ఎస్సీ లకు సంబంధించిన 15 శాతం నియామకాలను అపివేయాలని వర్గీకరణ చేశాకే ఇవ్వాలని ఆయన కోరారు. అంతకు ముందు అంబేద్కర్ భవన్లో బహుజన పితామహుడు మాన్య కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, మండల అధ్యక్షులు జాగర్ల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రాజయ్య, సీనియర్ నాయకులు మారంపెల్లి నర్సయ్య, బొల్లే గంగాధర్, తాళ్లపెల్లి రాజగంగారాం, చిట్యాల మధు, వొటారికారి సాయన్న, రాజేందర్, బైరి రవిదాస్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాట అయ్యే వరకు విశ్రమించేది లేదు

**సద్గురు మహదేవ్ స్వామీజీ**



కోరుట్ల అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :
శక్తి శాలి భారత్ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ ధ్యేయమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థా ప్రముఖ గంటా తిరుమల్ జీ అన్నారు. ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా విజయదశమి ఉత్సవం బుధవారం పట్టణంలోని గీతా విద్యాలయం మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త గా విచ్చేసిన తిరుమల్ జి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ప్రారంభించి ఈ విజయదశమి ఉత్సవంతో 100 సంవత్సరములు పూర్తి అయిందన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ పునర్నిర్మాణమే ధ్యేయంగా ఆర్ఎస్ఎస్ ను డాక్టర్ హెడ్గేవార్ స్థాపించారని తెలిపారు. విజయదశమి ఉత్సవం రోజు శక్తి ఉపాసన ముఖ్య ఉద్దేశంగా ఉంటుందన్నారు. వ్యక్తులు కాని, సమాజం కానీ, దేశం గానీ శక్తివంతంగా ఉంటేనే మన మాట చెల్లుబాటు అవుతుందన్నారు.
శక్తివంతమైన దేశ నిర్మాణం కోసం ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్పు చేసుకోవాలని సూచించారు. చుట్టూ శత్రు దేశాలు ఉన్నప్పటికీ అతి చిన్న దేశమైన ఇజ్రాయిల్ అత్యంత శక్తివంతమైన తీవ్రవాదులను మట్టి కనిపిస్తున్న తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉందన్నారు. ఇజ్రాయిల్ లోని ప్రతి వ్యక్తి ఒక సైనికుడేనని, ప్రతి వ్యక్తి ఒక దేశభక్తుడేనని అలాంటి దేశానికి ఎంతటి ఆపద వచ్చిన సులభంగా ఎదుర్కొంటుందన్నారు. దేశంలోని ప్రజల్లో ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ దేశానికి ఆపద వస్తే ఒకే తాటిపై నిలబడే సంస్కృతిని అలవర్చుకోవాలని సూచించారు. అంతకుముందు స్వయం సేవకులు ఈ గీత విద్యాలయం నుండి బయలుదేరి పట్టణంలోని ప్రధాన వీధుల గండ పథ సంచలనం (రూట్ మార్చ్) భారతీయ వాయిద్యాలతో నిర్వహించిన ఈ పథసంచరం పట్టణ వాసులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ సంఘచాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్, జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి, నగర సంఘ చాలక్, జీడిగే పురుషోత్తం జిల్లాలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కల్వల కు ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రత్యేక ఆహ్వానం

చిగురుమామిడి అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :



చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కవి,రచయిత గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డికి విజయవాడ వేదికగా డిసెంబర్ 28,29 ప్రపంచ తెలుగు రచయితల సంఘం,కృష్ణ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా గాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సన్నిల్లా వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కోమిటిరెడ్డి చంద్రకళ,రాంగోపాల్ రెడ్డి, సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, నాయకులు కల్వల రాజేశ్వర్ రెడ్డి,కల్వల సంపత్ రెడ్డి, అన్నాడు సుధాకర్ రెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి,సింగిరెడ్డి రవీందర్ రెడ్డి,సింగిరెడ్డి శంబురెడ్డి,వడ్లకొండ నరేందర్ రెడ్డి,సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,సింగిరెడ్డి రాజిరెడ్డి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరాల రాజయ్య,గౌడ సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్,గట్టు సంపత్,నాయకులు గట్టు ప్రశాంత్,సొసైటీ చైర్మన్ మంద శ్రీనివాస్,బొమ్మగాని మధుసూదన్,బత్తిని రాజు, దేవునిగూరి సదానందం, దేవునిగూరి రాజ్ కుమార్, జెల్ల కుమార్,గందె రమేశ్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## ధర్మసాగర్ మండల కేంద్రంలోని రిజర్వాయర్లో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేర్ అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :
చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత, చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ రిజర్వాయర్ లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాలలో నీరు సమృద్ధిగా ఉండడం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభ పరిణామం పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జలాశయాలలో 45కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసిందని అందుకోసం 52కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మిక సంఘాలలో సభ్యులైన ప్రతీ ఒక్కరికి 5లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్టులో మొట్టమొదటి రిజర్వాయర్ ధర్మసాగర్ రిజర్వాయర్ అని తెలిపారు. ధర్మసాగర్ రిజర్వాయర్ సాగు నీటితో పాటు త్రాగు నీటిని కూడా అందిస్తుందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎవరిన్ని విమర్శలు చేసినా దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలిపారు.రెండు ఏళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. త్వరలోనే నక్కల తూము ద్వారా ధర్మసాగర్ రైతులకు సాగు నీరు అందిస్తామని అన్నారు. ప్రకృతి అందాలతో కూడిన ధర్మసాగర్ రిజర్వాయర్ మరియు దేవునూర్ గుట్టలను కలిపి ఎకో టూరిజం ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. రిజర్వాయర్ కు నాలుగు వైపులా ఉన్న కాల్వల ద్వారా చేపలు వెళ్ళిపోకుండా ఉండడానికి అవసరమైన ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చేపల మార్కెట్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని స్థానిక ఎమ్మార్వో కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపిడివో, మత్స్య శాఖ అధికారులు, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు సుధాకర్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ కులస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లజెండాలతో ఎమ్మార్పీఎస్ ర్యాలీ

**ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్**

**అడ్డుకున్న పోలీసులు - రాళ్ళు రువ్వడంతో ఉద్రిక్తత - మందకృష్ణ అరెస్ట్**

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (ప్రజామంటలు) :





సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియ ఎలా చేస్తుందని ప్రశ్నిస్తూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన నల్ల జెండాల ర్యాలీ ఉద్రిక్తతకు దారితీసింది. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పార్శీగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు డప్పు చప్పుళ్ళతో ర్యాలీ నిర్వహించ తలపెట్టారు. అయితే ర్యాలీని మార్గమద్యంలో పోలీసులు అడ్డుకోవడంతో కొందరు కార్యకర్తలు పోలీసులపైకి రాళ్ళు రువ్వారు. దాంతో కాసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. ఉద్రిక్తత పరిస్తితుల మద్య కాసేపు తోపులాట జరిగింది. ఈక్రమంలో పోలీసులు మందకృష్ణ మాదిగ తో సహా కార్యకర్తలను అరెస్ట్ చేసి బొల్లారం, బండ్లగూడ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఈసందర్భంగా మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నది ముమ్మాటికీ ద్రోహమే అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉపాద్యాయ ఉద్యోగాల భర్తీ చేయడం అనేది మాలలకు ఉద్యోగాలన్నీ దోచి పెట్టే కుట్ర అని విమర్శించారు. ఇచ్చిన మాట మీద నిలబడే తత్వం రేవంత్ రెడ్డికి లేదన్నారు. మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు నమ్మక ద్రోహం చేయడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకొచ్చేంతవరకు ఉద్యోగ నియమకాలన్నీ నిలిపివేయాలని, కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలులోకి తేవాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. అక్టోబర్ 15న ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవింద్ నరేష్, ఎమ్మార్పీఎస్, ఎంజేఎఫ్ ఎంఎస్ఎఫ్ నాయకులు తిప్పారపు లక్ష్మన్, సోమశేఖర్, కార్తీక్, సుధాకర్, శ్రీనివాస్, దప్పు మల్లికార్జున్, కొమ్ము శేఖర్, విజయ్, మందరాజు,

## సద్దుల బతుకమ్మకు విస్తృత ఏర్పాట్లు

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

ధర్మపురి అక్టోబర్ 09 (ప్రజా మంటలు) :
సుప్రసిద్ధ గోదావరి తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో బతుకమ్మ పండుగ ముగింపు కార్యక్రమమైన సద్దుల బతుకమ్మ వేడు కలు గురువారం జరుగనున్నందున గోదావరి తీరాన విస్తృత ఏర్పాట్లు గావిస్తు న్నారు. ధర్మపురి క్షేత్రంలో అపురూప సోదరీమణులైన జేష్టాదేవి, లక్ష్మీదేవిలను కొలుస్తూ, బొడ్డెమ్మ, బతుకమ్మ పండుగలను భక్తి శ్రద్ధలతో, పిల్లా పాపలతో కలిసి మహిళలు జంట పండుగలుగా పక్షం రోజుల తేడాతో నిర్వహించడం ఈ సనాతన క్షేత్రంలో అనాదిగా ఆచరిస్తున్న సనాతన సాంప్రదాయం. భాద్రపద అమావాస్యతో ప్రారంభించి మహర్నవమితో ముగించబడే బతుకమ్మ పండు గలో ప్రతిరోజు వివిధ పిండి వంటలను ఆరగించడం చేత అనారోగ్యంపాలు కాకుండా ఉండేందుకు సనాత ఆచారం ప్రకారం అర్రెమి పేరుతో బుధవారం సెలవు తీసుకున్నారు. లభ్యమవుతున్న రుతూద్భవ నానావిధ పుష్పాలైన బంతి, గన్నేరు, కట్ల, గోరింట, గుమ్మడి తదితరాలతో పసుపు గౌరమ్మ





దేవతా విగ్రహాన్ని పళ్ళెములలో అందంగా, ఆకర్షణీయంగా సద్దుల బతుకమ్మలను పేర్చేందుకు ఉద్యుక్తుల వుతున్నారు. నూతన వస్త్రధారులై సాయంత్రం వేళలో బృందాలుగా ఒకరికి మించి మరొక వాడలు బాజాభజంత్రీలతో దప్పుల చప్పుళ్ళతో, మంగళ వాయిద్యాలతో, పోటీలు పడి బతుకమ్మలు ఆకర్షణీయంగా శ్రమకోర్చి పేర్చి ఊరే గింపులతో నదీ తీరానికి వెళుతారు. మధ్యలో బతుకమ్మలను ఉంచి వృత్తాకా రంలో ఆడుతూ, పాడుతూ లయబద్ధంగా అడుగులేస్తూ పదానికి పదం కలు పుతూ శాస్త్రీయంగా నృత్యం చేస్తారు. వెంట తెచ్చుకున్న నివేదనలను ముందుగా నైవేద్యం పెట్టి బతుకమ్మలను నదీ నీటిలో నిమజ్జనం గావిస్తారు. అనంతరం వంటకాలను తోటివారికి పంచుతూ, పిల్లలతో ఒకే స్థలంలో కూర్చుండి ముత్తయిదులు సామూహికంగా ఆరగిస్తారు. సాయంత్రమంతా ఆహ్లాదకర వాతావర ణంలో గడిపి చీకటి పడ్డాక ఇళ్ళకు చేరుకుంటారు. ఈసంవత్సరం బతుకమ్మ లకు వీడ్కోలు పలుకుతూ, సర్వ జనులను చల్లగా చూడాలని ప్రార్థిస్తారు. కుల, మత, వర్గ, పేద, ధనిక భేదాలు లేకుండా, సమిష్టిగా, సామూహికంగా ప్రకృతి ఆరాధనలో భాగంగా జరుపుకునే చద్దుల బతుకమ్మ కోసం నూతనోత్సాహాన్నీ, సోదర భావాన్ని, అలౌకిక ఆనందాన్ని అన్నింటినీ మించి సామూహిక భాగస్వా మ్యాన్ని పెంపొందించ కునేందుకు ఉద్యుక్తులవుతున్నారు.

# సరస్వతీ అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ



**అమ్మవారి దర్శనం కోసం భారీగా భక్తులు రాక**

**కూతురు ఆద్యతో అమ్మవారిని దర్శించుకున్న పవన్**

**అమ్మవారి సేవలో మంత్రి అనిత తదితరులు**

**విజయవాడ,అక్టోబర్9 (ప్రజా మంటలు):**
ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఏడవరోజు బుధవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం కావడంతో ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తారు. దీంతో అధికారులు అన్ని టిక్కెట్లు రద్దు చేసి, అన్ని క్యూలైన్లలో ఉచితంగా భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. అర్ధరాత్రి నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అలాగే దేశ వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. పలు ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూలా నక్షత్రం కావడంతో దుర్గమ్మ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో దుర్గమ్మను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దర్శించుకున్నారు. కుమార్తె ఆద్యతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న పవన్‌కు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్ర పటం అందజేశారు. పవన్‌తోపాటు హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్, మంత్రి నిమ్మల రామానాయుడు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఇక ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తాన్నారు. దీంతో ఆ ప్రాంతమంతా జనసంద్రంగా మారింది.అలాగే అమ్మవారిని దర్శించుకునేందుకు హోం మంత్రి వంగలపూడి అనిత వచ్చారు. కాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను చూడగానే భక్తులలో ఒక్కసారిగా ఉత్సాహం వచ్చింది. జై జనసేన జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. వినాయకుని గుడి వద్ద క్యూలైన్లు దాటి భక్తులు బారులు తీరారు.

బాక్సుల విధానంలో రోప్‌ల సాయంతో యాభై మంది చొప్పున భక్తులను క్యూలైన్‌లోకి పోలీసులు పంపుతున్నారు. తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టి లో ఉంచుకుని సీపీ రాజశేఖర్ బాబు ముందస్తుగా అవసరమైన అన్నీ చర్యలు చేపట్టారు. కొండపైకి ఈరోజు ఎటువంటి వాహనాలను అనుమతించమని పోలీసులు వెల్లడించారు. కాగా బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. చంద్రబాబు ఆయన సతీమణి భువనేశ్వరి మూడు గంటలకు ఇంద్రకీలాద్రికి చేరుకోనున్నారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాక సందర్భంగా నగరంలో కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నామని సీపీ తెలిపారు. డైనమిక్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా ఎప్పటికప్పుడు సమయాను కూలంగా ఈ ఆంక్షలు ఉండే అవకాశం ఉందన్నారు. కనకదుర్గా ఫ్లై ఓల్గ÷వర్ మీద ఎటువంటి ఆంక్షలు లేవని, కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ÷÷-ల ఓవర్‌పై రాకపోకలు పూర్తిగా నిషేధించామన్నారు. ఇప్పటికే విధులలో 4,500 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తుండగా, అదనంగా మరో 1100 మంది పోలీసులను 110 బృందాలుగా ఏర్పాటు చేసి హోల్డింగ్ టీమ్‌లుగా విధులు కేటాయించినట్టు తెలిపారు. కాగా శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఆరో రోజు మంగళవారం కనకదుర్గమ్మ అదృష్టం, విలాసం, ఐశ్వర్యం, సంపద, శ్రేయస్సులకు ప్రదాత అయిన లక్ష్మీదేవిగా దర్శనమివ్వగా అమ్మ దివ్య మంగళ స్వరూపాన్ని కనులారా వీక్షించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకూ క్యూలైన్లలో రద్దీ కొనసాగింది. ఒంటినిండా బంగారం, పుష్పాలంకరణలో ఐశ్వర్య ప్రదాయిని రూపాన్ని తిలకించి తరించారు. సాయంత్రం అమ్మవారి నగరోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇంద్రకీలాద్రికి భక్తుల రద్దీ పెరిగింది. వివిధ రాష్ట్రాలనుంచి తరలివచ్చిన భక్తులతో తెల్లవారుజాము నుంచి అన్ని క్యూలు నిండిపోయాయి.

కనకదుర్గమ్మ మంగళవారం శ్రీమహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, శివస్వామి దర్శించుకున్నారు. అన్నవరం దేవస్థానం అధికారులు, అర్చకులు అమ్మవారికి పట్టువస్త్రాలను, పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకాతిరుమల నుంచి పట్టుచీర సమర్పించారు. ఇంద్రకీలాద్రిపై మంగళవారం సాధారణంగానే కనిపించింది. మామూలు రోజుల్లో ఆదివారం, మంగళవారం, శుక్రవారం భక్తులు అధికంగా వస్తుంటారు. ఈ రోజుల్లో 50 వేల నుంచి 60 వేల వరకు భక్తుల సంఖ్య ఉంటుంది. ఆ స్థాయిలోనే భక్తులు వచ్చారని ఆలయ అధికారులు అంచనా వేశారు. విజయవాడకు చెందిన ఓ మహిళ రూ.500 క్యూలో వచ్చి రాజగోపురం వద్ద సొమ్మసిల్లి పడిపోయింది. ప్రొటోకాల్ జాబితాలో ఉన్న వారి సందడి ఎక్కువగా కనిపించింది. మధ్యాహ్నం నుంచి కాణిపాకం దేవస్థానం అధికారులు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అనధికార దర్శనాలు పెరిగిపోవడంతో పోలీసులు కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నారు. వీఐపీలకు కేటాయించిన 9-11, 2-4 స్లాట్‌ల్లో కాకుండా ఇతర సమయాల్లో వస్తే వారిని వీఐపీ మార్గంలో దర్శనాలకు అనుమతించడంలేదు. వారిని రూ.500 క్యూలో పంపుతున్నారు. అమ్మవారు బుధవారం మూల నక్షత్రం సందర్భంగా సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు. లక్షలాది మంది భక్తులు ఈ దర్శనానికి వచ్చే అవకాశం ఉండడంతో మరింత కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## మహాశక్తి ఆలయం దర్శించుకున్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి ప్రవీణ్ దంపతులు



కరీంనగర్ అక్టోబర్ 9( ప్రజా మంటలు)
దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కరీంనగర్లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. భోగ శ్రావణిప్రవీణ్అనంతరం కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వారితో పాటు భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సమత,పవన్ సింగ్, మనోజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల నియామక పత్రాలు సమావేశానికి బయలుదేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు.

జగిత్యాల అక్టోబర్ 9 ( ప్రజా మంటలు )
హైదరాబాదు లో ఎల్ బి స్టేడియం లో జరుగనున్న ముఖ్యమంత్రి సమావేశానికి జగిత్యాల జిల్లా లో నూతనంగా ఎన్నికైన 269 మంది అభ్యర్థులను డి,ఎస్ ,సి 2024 అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్ లను తీసుకునేందుకు 7 ఆర్టీసీ బస్సులను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాంబాబు.ఒక్కొక్క బస్ లో విద్యాశాఖ నుండి ఇద్దరు మండల విద్యాధికారులు ఒక లైసన్ అధికారులు ఒక పోలీసు ,మరియు వైద్య శాఖ నుండి ఒక అధికారిని బస్సులను వారి వెంట పంపించడం జరిగింది తెలిపారు .అనంతరం ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో విద్యాధి కారి జగన్ మోహన్ రెడ్డి, ఏ ఓ ,డి డబ్లు అధికారులు, నరేష్, బిసి, ఎస్సీ, అధికారులు, సాయి బాబా, రాజు కుమార్ మైనార్టీ అధికారి, చిత్రు,తదితరులు పాల్గొన్నారు.






## మూల నక్షత్రం సందర్భంగా సరస్వతి రూపంలో కనక దుర్గ అమ్మవారు..

**విద్యార్థులకు సామూహిక సరస్వతి పూజలు**

**వైభవంగా దుర్గ అమ్మవారిని కమల పుష్పాలతో అలంకరణ**

జగిత్యాల అక్టోబర్ 9 (ప్రజా మంటలు)
కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా ఏడవ రోజు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కనక దుర్గ అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే రాత్రి 8 గంటలకు దుర్గా అమ్మవారిని కమల పుష్పాలతో వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలను, శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య, గోవిందుల రాధాకృష్ణ, వేదపండితులచే విద్యార్థులకు సామూహిక సరస్వతి పూజ అనంతరం అభిషేకం నక్షత్ర హారతి, , దీక్ష స్వాములతో, భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది. అనంతరం, విద్యార్థులు అమ్మవారిని దర్శించుకున్నారు విచ్చేసిన భక్తులకు విద్యార్థులకు, భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. రాత్రి దుర్గా అమ్మవారిని కమల పుష్పాలతో అలంకరణ చేశారు. మాతలచే సామూహిక కమలార్చన ఘనంగా నిర్వహించారు, ..సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది.



జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో మూల నక్షత్రం మహా సరస్వతి దేవి అలంకరణలో ఏడవ రోజు బుదవారం అమ్మవారు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కళాశాలకు మాతలచే కుంకుమ పూజ మరియు విద్యార్థుల తో సామూహిక సరస్వతి పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దీక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము పంపిణీ చెయ్యడం జరిగింది..ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర సరస్వతీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**అమ్మవారి జన్మనక్షత్రం కావడంతో పోటెత్తిన భక్తులు**

**నిర్మల్,అక్టోబర్9 (ప్రజా మంటలు):**
బాసర సరస్వతీ దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం మూల నక్షత్ర పర్వదిన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి జన్మ నక్షత్రం కావడంతో భక్తులు భారీగా తరలి వస్తున్నారు. తెల్లవారు జాము రెండు గంటల నుంచే దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మండపాలు కిట కిట లాడుతున్నాయి. అమ్మవారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దక్షిణ భారతదేశంలోని ఏకైక చదువుల తల్లి కొలువైన బాసర క్షేత్రంలో మూల నక్షత్రం పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చరేయిస్తున్నారు. దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం అర్ధరాత్రి మూల నక్షత్రం వస్తుందని, రెండు గంటల నుంచి ఆలయంలో అక్షరాభ్యాస పూజలను ప్రారంభించారు. తెల్లవారు జాము ఐదు గంటల నుంచి అమ్మవార్ల దర్శనానికి భక్తులు బారులు తీరారు. కాగా దేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవీ అమ్మవారి ఆలయం ఒకటి. అమ్మవారి సన్నిధిలో సాధారణంగా అక్షరాభ్యాసం టికెట్ 150 రూపాయలు, రూ.1000లుగా నిర్ణయించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అక్షరాభ్యాస పూజలకు, సర్వదర్శననికి వేరు వేరుగా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలాగే ఆన్‌లైన్ టికెట్ల ప్రత్యేక అక్షరాభ్యాస క్యూలైన్లు, రూ.100, ప్రత్యేక దర్శనానికి క్యూ లైన్ ఆలయ అతిథి గృహాల వద్ద నుండి ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా మూల నక్షత్ర పర్వదిన వేడుకలు సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో విజయరామారావు తెలిపారు. అక్షరాభ్యాస పూజలు సర్వదర్శనాల క్యూ లైన్‌లో భక్తులకు పాలు, నీరు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. రెండు బయో టాయిలెట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే గోదావరి నది తీరాన అందుబాటులో 40 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశామన్నారు. వాహనాలకు మూడు చోట్ల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**డేవిడ్ బెకర్, డెమిస్ హసబిస్, జాన్ ఎం.జంపర్‌ల ఎంపిక**

**స్టాక్‌హోం,అక్టోబర్ 9 (ప్రజా మంటలు):**
రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది నోబెల్ బహుమతి లభించింది. ప్రొటీన్ల డిజైన్లకు సంబంధించిన పరిశోధనలకుగానూ శాస్త్రవేత్తలు డేవిడ్ బెకర్, డెమిస్ హసబిస్, జాన్ ఎం.జంపర్‌ను ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది. కంప్యుటేషనల్ ప్రొటీన్ డిజైన్‌కుగానూ బెకర్, ప్రొటీన్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్‌కు గానూ డెమిస్, జంపర్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా.. నిన్న భౌతికశాస్త్రంలో నోబెల్ అవార్డులను ప్రకటించారు. ఈరోజు రసాయనశాస్త్రంలో నోబెల్‌కు పురస్కారానికి ఎంపికైన వారి జాబితా వెలువడింది. గురువారం సాహిత్యం విభాగానికి సంబంధించి ప్రకటన ఉంటుంది. శుక్రవారం రోజున నోబెల్ శాంతి బహుమతి అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి తెలిసిందే.



DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com